TGTEL/25/A0977

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 66 | ఆదివారం 2-11-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 5 | వెల : 5 రూ/.



కురవి లో జరిగిన మాజీమంత్రి సత్యవతిరాథోడ్ జన్మదిన వేడుకలలో జర్నలిస్ట్ మిత్రులతో కలిసి పాల్గొన్న టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బాగంగా రెహమత్ నగర్ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, వారి వెంట మహబూబాబాద్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ మార్నేని వెంకన్న, మహబూబాబాద్ వ్యవసాయమార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్, గౌడసంఘం జిల్లాఅధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్నగౌడ్ తదితరులు...





# బీజేపీ, బీఆర్ఎస్ మధ్యరహస్య ఒప్పందం

## డిపాజిట్ పోగొట్టుకునైనా బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీజేపీ యత్నం

- కేసీఆర్-మోదీ ఓవైపు.. రాహుల్-రేవంత్ మరోవైపు
- జూబ్లీహిల్స్‌లో సమస్యలకు కారణం బీఆర్ఎస్సే
- మైనారిటీల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు
- జూబ్లీహిల్స్‌కు కిషన్‌రెడ్డి ఎన్ని నిధులు తెచ్చారు?
- కాంగ్రెసుకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి
- మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది
- బోరబండ చౌరస్తాకు పీజేఆర్ పేరు.. విగ్రహం
- జూబ్లీహిల్స్ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి
- బోరబండ, ఎర్రగడ్డలో రోడ్‌షో.. కార్నర్ మీటింగ్

హైదరాబాద్ నవంబరు 1: బీఆర్ఎస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రంలో బీజేపీకి, రాష్ట్రంలో బీఆర్ఎసకు ఓట్లు వేయించడమే ఆ ఒప్పందమన్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్‌లో బీజేపీ తమ డిపాజిట్ పోగొట్టుకొని బీఆర్ఎసను గెలిపించే ప్రయత్నం చేస్తోందన్నారు. మొదటి రోజు కేటీఆర్, రెండోరోజు కిషన్‌రెడ్డి మాట్లాడతారని, వీరిద్దరికీ ఫామ్‌హౌజ్‌లో కూర్చున్నాయన నీతులు చెబుతున్నారని తెలిపారు. వీరి కుమ్మక్కు రాజకీయాలపై ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌తో కలిసి నగరంలోని బోరబండ, ఎర్రగడ్డలో సీఎం రేవంత్‌రెడ్డి రోడ్ షో నిర్వహించారు. బోరబండ చౌరస్తా, ఎర్రగడ్డలోని బీశంకలాల్‌నగర్‌లో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రస్తుత పోటీ మాగంటి సునీత, నవీన్‌యాదవ్‌ల మధ్య కాదని, కేసీఆర్, మోదీ ఒకవైపు, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి మరోవైపుగా జరుగుతున్న పోటీ అని తెలిపారు. "మూడుసార్లు బీఆర్ఎస్ వాళ్లకు అవకాశమిచ్చారు. మూడుసార్లు పార్లమెంట్‌లో బీజేపీ వాళ్లకు అవకాశమిచ్చారు. ఈ ఒక్కసారి నన్ను నమ్మండి.. ఒక్క అవకాశమివ్వండి. నవీన్‌యాదవ్‌కు ఓటు వేయండి. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత, మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది. నగరంలో ఏ పని చేయాలన్నా నా వెంట ఉండి.. నాతోపాటు పరుగెత్తేటోడు రావాలి" అని ఓటర్లనుద్దేశించి రేవంత్ అన్నారు.

మిగతా 2లో...

### కాంగ్రెస్‌తో ఫేక్ బంధం..

# బీజేపీతో పేగు బంధం

- సెంటిమెంట్‌పై రేవంత్ మాటలు విడ్డూరం
- పథకాలు రద్దంటే.. ప్రజలే బుద్ధి చెబుతారు
- జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయం
- ఆ పార్టీకి డిపాజిట్ గల్లంతుచేస్తే
- 500 రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వం: కేటీఆర్



హైదరాబాద్, నవంబరు 1: సీఎం రేవంత్‌రెడ్డికి కాంగ్రెసతో ఉన్నది ఫేక్ (నకిలీ) బంధమని, ఆయనది బీజేపీతో పేగు బంధమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. పిల్లనిచ్చిన మామను బండ బూతులు తిట్టిన వ్యక్తి, సెటిల్‌మెంట్లు, బ్లాక్ మెయిలింగ్‌లు చేసిన వ్యక్తి సెంటిమెంట్ గురించి మాట్లాడుతుండటం విడ్డురంగా ఉందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి గల్లంతవడం ఖాయమని, ఓటమి భయంతోనే సంక్షేమ పథకాలు రద్దు చేస్తామని రేవంత్ బెదిరిస్తున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెసకు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెసకు డిపాజిట్ రాకపోతే 500 రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌కు మద్దతుగా శనివారం రాత్రి రహమత్‌నగర్‌లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. "ఒక్క సీటు కోసం సీఎం రేవంత్‌రెడ్డి కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నారు. 14 మంది మంత్రులు గల్లీ గల్లీలో తిరుగుతున్నారు. ఎన్నికల్లో ఓట్లు వేయకపోతే పథకాలు రద్దు చేస్తామని రేవంత్ ధమ్కీ ఇస్తున్నారు. అసలు రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిందేమిటి? ఏం చేశారని రద్దు చేస్తారు. పింఛన్ల పెంపు, యువతులకు స్కూటీలు, తులం బంగారం, ఇందిరమ్మ ఇళ్లు అని మాట ఇచ్చి తప్పారు. ఇచ్చింది ఒక్కటే మహిళలకు ఫ్రీ బస్సు. అది కూడా మగవాళ్లకు చార్జీలు డబుల్ వసూలు చేస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు. మాగంటి గోపీనాథ్ ఎస్పీఆర్ హిల్స్‌లో కోట్ల విలువైన భూమిని కాపాడారని, ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిపిస్తే ఆ స్థలంలో స్టేడియం కట్టి గోపీనాథ్ పేరు పెడమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో 4 లక్షల మంది బీఆర్ఎసకు ఓటేస్తే, రాష్ట్రంలోని 4 కోట్ల మందికి మేలు జరుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెసను దెబ్బకొడితేనే వాళ్లు ఇచ్చిన హామీలు అమలవుతాయన్నారు. జూబ్లీహిల్స్‌లో ప్రజలను ఎవరైనా ఇబ్బంది పెడితే పక్కనే ఉన్న తెలంగాణ భవన్‌లోంచి తాము వెంటనే వచ్చి అండగా నిలబడతామని చెప్పారు. తెలంగాణ టీడీపీకి చెందిన పలువురు నేతలు శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎసలో చేరారు. వారికి కేటీఆర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను మళ్లీ తెచ్చుకోవాలంటే జూబ్లీహిల్స్ నుంచే జైత్రయాత్ర ప్రారంభం కావాలని కేటీఆర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# అయ్యో... దేవుడా..

## గుడిలో తొక్కిసలాట.. 9 మంది దుర్మరణం



శ్రీకాకుళం, నవంబరు 1: పుణ్యం కోసం దైవ దర్శనానికి వెళ్లిన వారిని మృత్యువు పలకరించింది. తొక్కిసలాట రూపంలో మరణం వెంటాడింది. తొమ్మిది మంది అక్కడికక్కడే మరణించగా... మరో 17 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో 8 మంది మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. మరణించిన వారంతా శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారే. పలాస నియోజకవర్గంలో కాశీబుగ్గలోని శ్రీనివాసనగర్‌లో హరి ముకుంద పండా అనే వ్యక్తి సొంతంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఏడాదిన్నర క్రితం నిర్మించారు. స్థానికులు ఈ ఆలయాన్ని 'చిన్న తిరుపతి'గా పిలుస్తారు. ప్రైవేటు నిర్వహణలో ఉన్న ఈ గుడికి ప్రతి శనివారం, సోమవారం 2వేల నుంచి 5వేల మంది భక్తులు వస్తుంటారు. కార్తీక మాసం కావడంతో ఈ సంఖ్య మరింత పెరిగింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి బస్సులు, ఆటోలు, కార్లలో 25వేల మంది దాకా తరలి వచ్చారు. ఇంత రద్దీని ఊహించని ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయలేదు. వలంటీర్లను నియమించుకోలేదు. పోలీసులు, అధికారులూ దృష్టి సారించలేదు. ఇదే పెను విషాదానికి కారణమైంది.

మిగతా 2లో...

### నేను వాళ్ల, వీళ్ల బాణాన్ని కాదు..

# తెలంగాణ ప్రజల బాణాన్ని

- రాష్ట్రంలో కచ్చితంగా రాజకీయ శూనత్య ఉంది
- జనం బాట పూర్తైన తర్వాత మా కార్యాచరణ ప్రకటిస్తాం
- జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

తొవ్వ, ప్రతినిధి, నవంబర్ 01

నేను వాళ్ల, వీళ్ల బాణాన్ని కాదని తెలంగాణ ప్రజల బాణాన్ని.అని సామాజిక తెలంగాణ లక్ష్యంగా జాగృతి జనం బాట పట్టింధాని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం జనం బాట కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా పర్యటన ఏర్పాటు చేసిన మీడియా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రజల తరఫున పోరాడాల్సిన పార్టీలు ఆ పనిచేయటం లేదని కొన్ని పార్టీలను నమ్ముకొని దగాపడ్డం అని ప్రజలు నాతో చెబుతున్నారని అన్నారు.మా ప్రాధాన్యం ప్రజల సమస్యలు తీర్చటమే. మేము ప్రజల గొంతుకగా మారుతాం.అని రాష్ట్రంలో కచ్చితంగా రాజకీయ శూన్యత ఉందని మా ప్రాధాన్యం ప్రజల సమస్యలు తీర్చటమే. మేము ప్రజల గొంతుకగా మారుతాం.ఇప్పుడు ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ ఎన్నికలో బిజీగా ఉన్నారు.మొంథా తుపానుతో రైతులు నష్టపోయిన పట్టించుకుంట లేరు. వరంగల్ నగరమంతా నీటిలో మునిగితే పోరాటం చేయాల్సి పార్టీలు పట్టించుకుంట లేవు.రెండు పక్షాలు ప్రజల కోసం తిరగటం లేదు. వాళ్ల తరఫున మేము పోరాటం చేస్తాం. జాగృతి రాజకీయ వేదికే. మేము చాలా సందర్భాల్లో రాజకీయాలు మాట్లాడాం. జాగృతి ది తెలంగాణ లైన్. మేము ప్రజలకోసమే పోరాడుతాం. మోడీ కార్మికుల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ లు చేయాల్సినంత పోరాటం చేయలేదు. రైతు చట్టాల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ... లేబర్ చట్టాల గురించి మాట్లాడలేదన్నారు రైతు చట్టాలు మారాయి. కానీ కార్మికులకు అన్యాయం చేసే చట్టాల విషయంలో మార్పు రాలేదు. ప్రధాన స్రవంతి పార్టీలు పట్టించుకోలేదు. లెఫ్ట్ పార్టీలు ప్రయత్నించినా వారి శక్తి సరిపోలేదు. ఏదీ ఏమైనా సరే కార్మికుల కోసం ఫైట్ చేసిన వ్యక్తిగా చెబుతున్నా. మోడీ కారణంగా కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికల సమయంలోనే ఏం చేయాలన్నది నిర్ణయం తీసుకుంటాం. పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ గారు ఇంకా రెండు నెలల సమయం కోరుతున్నారు. అంటే వాళ్లు ఈ విషయాన్నిఇంకా సాగదీసే ప్రయత్నంలో ఉన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాకు ఎలాంటి స్టాండ్ లేదు.ఫీజు రీయింబర్స్ మెంట్ కు సంబంధించి



మండలిలో లో నేను మాట్లాడితేనే సీఎం 700 కోట్లు ఇచ్చారు. ప్రతి నెల నిధులు విడుదల చేస్తామని చెప్పి చేయటం లేదనిస్కూల్స్, కాలేజ్ యాజమాన్యాలు ఆందోళన చేస్తే వారికి మద్దతుగా ఉంటామన్నారు ఏపీకి 23 మంది సీఎంలు అయితే ఒక్క బీసీ గానీ, మహిళ గానీ ఎందుకు సీఎం కాలేదు? అన్ని ప్రాంతాలు తిరిగి ప్రజల అభిప్రాయం తీసుకొని కార్యాచరణ తీసుకుంటాంహడావుడిగా ప్రకటనలు చేయం. అవసరమైతే మళ్లీ ప్రజల దగ్గరకు వెళ్లి వారి అభిప్రాయాలు తీసుకుంటాం. నా రాజీనామాను యాక్సెప్ట్ చేయమని నేను కోరాను. కానీ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు ఉంటాయో వారికే అర్థం కావటం లేదు. నా రాజీనామా యాక్సెప్ట్ చేస్తే ఆరు నెలల లోపు ఎమ్మెల్సీని చేయాలి అనేది వారి ఆలోచన కావొచ్చు.. ఛైర్మన్ గారు నా రాజీనామా పై నాతో కాకుండా చిట్ చాట్ లో మాట్లాడుతున్నారు. మరొక సారి ఆయనతో మాట్లాడి రాజీనామా యాక్సెప్ట్ చేయమని కోరుతా. జనం బాట పూర్తయిన తర్వాత మా కార్యాచరణ ప్రకటిస్తాం. వీలైనంత తొందరగా సామాజిక తెలంగాణ, బీసీ రిజర్వేషన్లు పూర్తి కావాలని కోరుకుంటున్నా. వచ్చే మూడేళ్లలో చాలా ఛేంజెస్ వస్తాయి. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజనతో మహిళలకు మేలు జరుగుతుంది. తెలంగాణలో 69 మంది మహిళ ఎమ్మెల్యేలు అవుతారుకచ్చితంగా దగాపడ్డ ఉద్యమకారులను అక్కున చేర్చుకుంటాంఅన్నారు. పరిహారం అందని అమరవీరుల కుటుంబాలకు పరిహారం ఇప్పించే ప్రయత్నం చేస్తాం. కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ కోసం వెయ్యి కోట్లు కేటాయించారు. హైదరాబాద్ తో ధీటుగా వరంగల్, కరీంనగర్ ఎదగాలని అప్పటి ప్రభుత్వం అనుకుంది. అందుకే స్మార్ట్ సిటీ కోసం వెయ్యికోట్లు కరీంనగర్ కేటాయించాలని నిర్ణయించారు. కానీ ఇప్పటికీ కరీంనగర్ స్మార్ట్ సిటీ అవుతలేదు. ఇక్కడ కనీసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేదు. డైరెక్ట్ గా మానేరులోకి డ్రైనేజీ వాటర్ ను డంప్ చేస్తున్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ విషయంలో బీజేపీ ఏమైనా చేసేది ఉందా?ఓట్లు వేయించుకొని ప్రజలను ఇలా వదిలివేయట మేనా?ఇక్కడి వంతెన కు ఆ పక్కన ఉన్న పెండింగ్ బ్రిడ్జి మధ్య పందులు తిరుగుతున్నాయి ఎక్కడ కూడా స్మార్ట్ సిటి కనబడతలేదు. పాత కరీంనగర్ అలాగే ఉంది. ఇక్కడ ఏర్పాటు చేసిన ఐటీ టవర్ లో కంపెనీలు పారిపోయాయి. మంత్రి శ్రీధర్ బాబు దీనిపై దృష్టి పెట్టాలి.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారు ఏమీ పట్టించుకోవటం లేదు. శ్రీ వర్షిత మరణం, మరో అబ్బాయి సూసైడ్ అటెంప్ట్, మహిళల హాస్టల్ లో సిసీ కెమెరాలు పెట్టిన సంఘటనలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారు ఎందుకు మాట్లాడటం లేదు. ఇదేమి పాలనా అని మండిపడ్డారు. రాష్టంలో జాగృతి జనం బాట తొ సోయి రావాలన్నారు ఈ కార్యక్రమం లో జాగృతి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు

## ఓట్ల కోసం దేశాన్నే అవమానిస్తారా?

**సైనికుల వీరోచిత పోరాటాన్ని మరచిపోయారా?..**

**ప్రజలే అణుబాంబులుగా మారడం ఖాయం**

**రేవంత్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు ధ్వజం**

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల**



**హైదరాబాద్, నవంబరు 1:** సీఎం రేవంత్‌రెడ్డి దేశాన్నే అవమాన పరిచేలా మాట్లాడుతున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తీవ్రంగా విమర్శించారు. 'ఆపరేషన్ సిందూర్‌లో భారత సైనికుల వీరోచిత పోరాటాన్ని మరచిపోయారా? జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓట్ల కోసం దేశాన్నే అవమానిస్తారా? సైనికులను అవమానించడం ఎక్కడి సంస్కారం?' అని నిలదీశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ డైరెక్షన్‌లో సీఎం రేవంత్, రేవంతుద్దీన్‌గా మారిపోయారని మండిపడ్డారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. తాము ఇంటింటి ప్రచారం కోసం చేపట్టిన కార్పెట్ బాంబింగ్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు రాంచందర్‌రావు తెలిపారు. ప్రజల మద్దతుతో ఏ బాంబింగ్ అయినా చేస్తామని హెచ్చరించారు. ప్రజలే కాంగ్రెస్ పాలిట అణుబాంబులుగా మారడం ఖాయమన్నారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెసకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు అందబోవంటూ సీఎం రేవంత్, బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి కారణంగా తమ ప్రాంతం మరో పాతబస్తీ అవుతుందేమోనని జూబ్లీహిల్స్ సెగ్మెంటులో స్థానికులు ఆందోళన చెందుతున్నారని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. 111 జీవోతో లక్షల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించిన రేవంత్, ఇప్పుడు ఆ భూములను ఎందుకు వెనక్కి తీసుకోవడం లేదని ఎంపీ రఘునందన్‌రావు నిలదీశారు. కాంగ్రెసకు ఎంఐఎం తోకపార్టీ అని బీజేపీ శాసన సభాపక్ష ఉపనేత పాయల్ శంకర్ విమర్శించారు. 'కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల మేనిఫెస్టోలో 420 హామీలు, 13 ముఖ్య వాగ్దానాలు ప్రకటించింది. 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పింది. కానీ దాదాపు 1000 రోజులు గడుస్తున్నా, ఒక్క హామీ కూడా నెరవేర్చలేకపోయింది. పేదలపై కాంగ్రెస్ పెట్టిన ఈ హస్తం అభయ హస్తం కాదు... భస్మాసుర హస్తం' అని బీజేపీ తన చార్జిషీట్‌లో తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ మేనిఫెస్టో.. బూటకపు హామీలు, మోసపూరిత వాగ్దానాలు అని ఆరోపించింది. సీఎం రేవంత్‌రెడ్డి సైనికుల పోరాటాన్ని అవమానపరిచారని, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారని పేర్కొంటూ ఎన్నికల సంఘానికి బీజేపీఫిర్యాదు చేసింది. సీఎం ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఆరోపించింది. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ఉప నేత పాయల్ శంకర్‌తో పాటు పార్టీ నాయకుల బృందం శనివారం ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్‌రెడ్డికి వినతిపత్రం అందజేసింది.

# బీజేపీ, బీఆర్ఎస్ మధ్యరహస్య ఒప్పందం

**- డిపాజిట్ పోగొట్టుకునైనా బీఆర్ఎస్‌ను గెలిపించాలని బీజేపీ యత్నం**

**- కేసీఆర్-మోదీ ఓవైపు.. రాహుల్-రేవంత్ మరోవైపు - జూబ్లీహిల్స్‌లో సమస్యలకు కారణం బీఆర్ఎస్సే**

**- మైనారిటీల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు - జూబ్లీహిల్స్‌కు కిషన్‌రెడ్డి ఎన్ని నిధులు తెచ్చారు?**

**- మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది - బోరబండ చౌరస్తాకు పీజేఆర్ పేరు.. విగ్రహం**

**- జూబ్లీహిల్స్ ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి - బోరబండ, ఎర్రగడ్డలో రోడ్‌షో.. కార్నర్ మీటింగ్**



హైదరాబాద్ నవంబరు 1: బీఆర్ఎస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేంద్రంలో బీజేపీకి, రాష్ట్రంలో బీఆర్ఎసకు ఓట్లు వేయించడమే ఆ ఒప్పందమన్నారు. ఇందులో భాగంగా జూబ్లీహిల్స్‌లో బీజేపీ తమ డిపాజిట్ పోగొట్టుకొని బీఆర్ఎసను గెలిపించే ప్రయత్నం చేస్తోందన్నారు. మొదటి రోజు కేటీఆర్, రెండోరోజు కిషన్‌రెడ్డి మాట్లాడతారని, వీరిద్దరికీ ఫామ్‌హౌజ్‌లో కూర్చున్నాయన నీతులు చెబుతున్నారని తెలిపారు. వీరి కుమ్మక్కు రాజకీయాలపై ప్రజలు ఆలోచన చేయాలని సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శనివారం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌తో కలిసి నగరంలోని బోరబండ, ఎర్రగడ్డలో సీఎం రేవంత్‌రెడ్డి రోడ్ షో నిర్వహించారు. బోరబండ చౌరస్తా, ఎర్రగడ్డలోని బీశంకలాల్‌నగర్‌లో కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రస్తుత పోటీ మాగంటి సునీత, నవీన్‌యాదవ్‌ల మధ్య కాదని, కేసీఆర్, మోదీ ఒకవైపు, రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి మరోవైపుగా జరుగుతున్న పోటీ అని తెలిపారు. "మూడుసార్లు బీఆర్ఎస్ వాళ్లకు అవకాశమిచ్చారు. మూడుసార్లు పార్లమెంట్‌లో బీజేపీ వాళ్లకు అవకాశమిచ్చారు. ఈ ఒక్కసారి నన్ను నమ్మండి.. ఒక్క అవకాశమివ్వండి. నవీన్‌యాదవ్‌కు ఓటు వేయండి. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత, మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది. నగరంలో ఏ పని చేయాలన్నా నా వెంట ఉండి.. నాతోపాటు పరుగెత్తేటోడు రావాలి" అని ఓటర్లనుద్దేశించి రేవంత్ అన్నారు. జూబ్లీహిల్స్‌లో గతంలో ఎప్పుడూ సమస్యలు లేవన్నట్లుగా, ఇప్పుడే సమస్యలు వచ్చినట్లుగా బీఆర్ఎస్ నేతలు ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని సీఎం రేవంత్ మండిపడ్డారు. ఈ ప్రాంతంతో సీసీ రోడ్లు లేకపోవడానికి, తాగునీరు రాకపోవడానికి, ఇళ్లపై ఎక్స్‌టెన్షన్ వైర్లు ఉండడానికి పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ కారణం కాదా? అని ప్రశ్నించారు. వాళ్లు చెప్పే అబద్ధాలు, లేవనెత్తుతున్న సమస్యలకు వారే కారణమన్నారు. పదేళ్లు అధికారంలో వాళుంటే.. తాము వచ్చి రెండేళ్లు కూడా కాలేదని గుర్తు చేశారు. ఈ కొద్ది సమయంలోనే ఈ ప్రాంతంలో 14,159 రేషన్‌కార్డులు ఇచ్చామని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎక్కడో పోయేవని, ఇప్పుడు సన్నబియ్యం ఇస్తుంటే పేదోళ్లు తింటున్నారని అన్నారు. పేదల బస్తీలో ఇళ్లకు ఉచిత కరెంటు ఇస్తున్నామని, 67 లక్షల మహిళా సంఘాలకు పెత్తనం ఇచ్చామని, వెయ్యి ఆర్టీసీ బస్సులు, జిల్లాల్లో పెట్రోల్ బంకులు నడిపే బాధ్యతలు ఇచ్చామని వివరించారు. మహిళలు తయారు చేసే ఉత్పత్తులను అమ్మడానికి హైటెక్ సిటీలో ఇందిరా బజార్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఉచిత బస్సుతో ఆడబిడ్డలకు రెండు, మూడు వేలు మిగులుతున్నాయని తెలిపారు. మెట్రోరైలు, ఔటర్ రింగ్ రోడ్డు, ఎయిర్‌పోర్టు, హైటెక్ సిటీని కాంగ్రెస్ తీసుకొచ్చిందని, హైదరాబాద్‌లో వైఎస్సార్, చంద్రబాబు చేసిన అభివృద్ధి తప్ప.. కేసీఆర్ ఏమి చేశారో చెప్పాలని అన్నారు. మైనారిటీల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు ఉందా? అని ప్రశ్నించారు. "వారికి అన్యాయం చేసినది నువ్వు కాదా? మైనారిటీలకు 4శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ కల్పిస్తే.. మోదీతో జత కట్టి ట్రిపుల్ తలాక్‌కు, 370 ఆర్టికల్‌కు, పౌరసత్వ సవరణ చట్టానికి రాజ్యసభ, లోక్‌సభలో మీ పార్టీ ఓట్లేసి మద్దతిచ్చింది నిజం కాదా?" అని రేవంత్ నిలదీశారు.

**ఆడబిడ్డను మంచిగా చూసుకోలేనోడు..**

చెల్లెలు సునీతమ్మను గెలిపించి కన్నీళ్లు తుడవాలంటూ కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఆయన తీరు సొంత చెల్లెలికి అన్నం పెట్టలేదుగానీ.. చిన్నమ్మ బిడ్డకు బంగారు గాజులు చేపిస్తా అన్నట్లుగా ఉందని రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తోడబుట్టిన చెల్లెలికి ఆస్తి ఇవ్వాల్సి వస్తుందని ఇంట్లో నుంచి బయటకు పంపించారని ఆరోపించారు. "నాన్న సంపాదించిన వేల కోట్ల అక్రమ ఆస్తుల్లో వాటా ఇవ్వాల్సి వస్తుందని ఇంట్లో నుంచి వెళ్లగొట్టావు. అలాంటి నువ్వు.. మాగంటి సునీతమ్మను మంచిగా చూసుకుంటావా.? సునీతమ్మను ముందర నిలబెట్టి ఓట్లు వేయించుకొని గెలవాలని ప్రయత్నం చేస్తున్నారు. సిగ్గుంటే మీ చెల్లెలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పు" అని రేవంత్ అన్నారు. ఇక్కడ మట్టి ఉంది, బురద ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అంటున్నారని, మరి రెండుసార్లు కేంద్ర మంత్రి అయ్యి మట్టితీసి సీసీ రోడ్డు వేసేందుకు నిధులేమైనా తెచ్చారా? అని రేవంత్ ప్రశ్నించారు. పోలింగ్‌కు ఇంకా పది రోజుల సమయం ఉందని, ప్రధాని మోదీ దగ్గరికెళ్లి ఏమి తెస్తారో తీసుకురావాలని సవాల్ విసిరారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డి బట్టలు చించుకుంటున్నారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఆయనకేం బాధ? ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? అని ప్రశ్నించారు. మంత్రి పదవేమన్నా కిషన్‌రెడ్డి బాబు జాగీరా? అని ధ్వజమెత్తారు.

**బోరబండ చౌరస్తాకు పీజేఆర్ పేరు..**

బోరబండ చౌరస్తాకు దివంగత నేత పి.జనార్దన్‌రెడ్డి పేరు పెట్టాల్సిందిగా ఇక్కడి వారు సూచించారని సీఎం రేవంత్ తెలిపారు. విజయోత్సవ ర్యాలీకి వచ్చి ఈ చౌరస్తాకు పీజేఆర్ బోరబండ చౌరస్తా అని పేరు పెట్టడంతోపాటు పీజేఆర్ విగ్రహాన్ని కూడా పెట్టిస్తానని ప్రకటించారు. ఈ ప్రాంత సమస్యలు పరిష్కరించడానికి మళ్లీ వస్తానని చెప్పారు. అవసరమైన నిధులు ఇస్తానని, పట్టాలున్నవారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా అవకాశమిస్తానని హామీ ఇచ్చారు. అవతలి పార్టీవారు మాత్రం ఏం చేసినా, ఎన్ని ఓట్లేసినా రారని, దొంగల్లా దొరక్కుండా పోతారని ఆరోపించారు. ఇప్పుడు ఓట్లున్నాయని వచ్చారే తప్ప.. 20 నెలల్లో వారి ఎమ్మెల్యే ఇక్కడికి వచ్చారా? ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అజారుద్దీన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అయ్యో... దేవుడా

**- గుడిలో తొక్కిసలాట.. 9 మంది దుర్మరణం**

**- దైవ దర్శనంలో పెను విషాదం - శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ప్రైవేటు ఆలయం**

**- కార్తీక శనివారం రోజు పోటెత్తిన భక్తులు - మొదటి అంతస్తులో గర్భగుడి**

**- వచ్చిపోయేందుకు ఒకటే మెట్లదారి - పరిస్థితి అదుపు తప్పి తోపులాట**

**- రెయిలింగ్ ఊడిపోవడంతో కింద పడిన జనం - వారిని తొక్కుకుంటూ వెళ్లిన మరికొందరు**

**- వలంటీర్లు లేరు, నియంత్రణా లేదు - పోలీసు బందోబస్తు కోరలేదు**

**- విచారణ జరిపిస్తామని ప్రభుత్వ ప్రకటన - సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి**

**- రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర మంత్రుల విచారం**





**శ్రీకాకుళం, నవంబరు 1:** పుణ్యం కోసం దైవ దర్శనానికి వెళ్లిన వారిని మృత్యువు పలకరించింది. తొక్కిసలాట రూపంలో మరణం వెంటాడింది. తొమ్మిది మంది అక్కడికక్కడే మరణించగా... మరో 17 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో 8 మంది మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. మరణించిన వారంతా శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారే. పలాస నియోజకవర్గంలో కాశీబుగ్గలోని శ్రీనివాసనగర్‌లో హరి ముకుంద పండా అనే వ్యక్తి సొంతంగా శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఏడాదిన్నర క్రితం నిర్మించారు. స్థానికులు ఈ ఆలయాన్ని 'చిన్న తిరుపతి'గా పిలుస్తారు. ప్రైవేటు నిర్వహణలో ఉన్న ఈ గుడికి ప్రతి శనివారం, సోమవారం 2వేల నుంచి 5వేల మంది భక్తులు వస్తుంటారు. కార్తీక మాసం కావడంతో ఈ సంఖ్య మరింత పెరిగింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి బస్సులు, ఆటోలు, కార్లలో 25వేల మంది దాకా తరలి వచ్చారు. ఇంత రద్దీని ఊహించని ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయలేదు. వలంటీర్లను నియమించుకోలేదు. పోలీసులు, అధికారులూ దృష్టి సారించలేదు. ఇదే పెను విషాదానికి కారణమైంది. పెద్దసంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంలో తీవ్ర రద్దీ నెలకొంది. 10 నుంచి 12 మెట్లు ఎక్కి మొదటి అంతస్తులోకి వెళితే గర్భగుడి వస్తుంది. పైకి వెళ్లేందుకు... దర్శనం తర్వాత కిందికి వచ్చేందుకు ఇదే మార్గం! 'క్యూ' కోసం మధ్యలో స్టీల్ బారికేడ్ పెట్టారు. మధ్యాహ్నం 12.05 గంటల సమయంలో ఈ మెట్ల మార్గంలోనే తొక్కిసలాట మొదలైంది. దర్శనం చేసుకుని వచ్చే వరుసలోకి... ఇటువైపు నుంచి జనాలు చొచ్చుకుపోయారు. దీంతో... పరిస్థితి అదుపు తప్పి, తోపులాట మొదలైంది. క్యూలో ఉన్న వారు ఊపిరాడక ఉక్కిరిబిక్కిరయ్యారు. బయటపడే ప్రయత్నంలో తోపులాట మరింత పెరిగింది. కొందరి కాళ్లు స్టీల్ బారికేడ్లలో ఇరుక్కుపోవడంతో గట్టిగా కేకలు వేస్తూ, రోదించారు. దీంతో ఏదో జరుగుతోందని భావించి బయటికి వచ్చేందుకు బలంగా ప్రయత్నించారు. ఈ క్రమంలో స్టీల్ రెయిలింగ్ విరిగిపోయింది. జనం ఒకరిపై ఒకరు పడిపోయారు. కిందపడిన వారిని తొక్కుకుంటూ చాలామంది బయటికి వచ్చారు. అంతా తీవ్ర గందరగోళం, కేకలు, అరుపులు! ఏం జరిగిందో తెలుసుకునేలోపే.. నిండుప్రాణాలు బలైపోయాయి. ఇదంతా 10నిమిషాల్లోనే జరిగిపోయిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. "వెనుక నుంచి ఒక్క ఉదుటన నెట్టినట్లయింది. వెనుదిరిగి చూసుకునేలోపే కిందపడిపోయాం. కళ్ల ఎదుటే చాలామంది చనిపోయారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు పలాస, టెక్కలి, మందసలోని ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉన్న బాకి కళావతి (50), దువ్వు కుమారి(25)లను శ్రీకాకుళం మండలం జెమ్స్ ఆసుపత్రి ఐసీయూలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. శనివారం సుమారు 25వేల మంది భక్తులు రాగా.. వారిలో అత్యధికులు మహిళలే. పూర్తిగా ప్రైవేటు ఆలయం కావడంతో అధికార యంత్రాంగం ముందస్తుగా ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. బందోబస్తు కోసం ఆలయ నిర్వాహకుల నుంచీ ఎలాంటి అభ్యర్థనా అందలేదు. ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాలు లేవు. తొక్కిసలాట ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటన గురించి తెలియగానే మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష అక్కడికి చేరుకున్నారు. క్షతగాత్రులతో, వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పలాసలో ఆసుపత్రి వద్ద రోదిస్తున్న మృతుల బంధువులను ఓదార్చారు. దేవాలయాన్ని నిర్మించిన ప్రైవేటు ట్రస్టు యజమాని హరిముకుంద పండాతో మాట్లాడారు. దేవాలయంలో వేలాది మంది భక్తులు వస్తుంటే రక్షణ పెట్టుకోకుంటే ఎట్లా అని ప్రశ్నించారు. మంత్రి లోకేశ్ అమరావతి నుంచి హుటాహుటిన కాశీబుగ్గ చేరుకున్నారు. హోంమంత్రి అనిత, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి పరిస్థితి సమీక్షించారు. ఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా అక్కడికి చేరుకున్నారు. తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని మంత్రులు పరిశీలించారు. ఆలయం పూర్తిగా ప్రైవేటుకు చెందినదని.. ఈ ఘటనపై త్రిసభ్య కమిటీ నియమించి విచారణ నిర్వహిస్తామని వెల్లడించారు. డీఐజీ గోపీనాథ్ జట్టి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి తదితర అధికారులూ లోకేశ్ వెంట ఉన్నారు.

# ఉద్యోగ వేటలో యువత భవిష్యత్తు

**- అవకాశాలు తగ్గి, ఆశలు మసిలుతున్నాయా? - నైపుణ్యానికి పని లేని కాలం**

**- ఉద్యోగ కలలు౨ నిరాశలో మునిగిన యువత - వలసల దారిలో ఆశల రథం**



దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ప్రతి నాయకుడు, ప్రతి వేదికలో చెబుతుంటారు. కానీ వాస్తవంలో ఆ యువతనే ఎక్కువగా నిరాశతో, అనిశ్చితితో పోరాడుతున్నారు. ఉద్యోగం అనే లక్ష్యం ఇప్పుడు కేవలం కలలాగే మారిపోయింది. ప్రతీ ఏడాది లక్షల మంది చదువులు పూర్తి చేసి ఉద్యోగ మార్కెట్‌లోకి వస్తున్నారు. కానీ, అందుబాటులో ఉన్న అవకాశాలు మాత్రం చేతివేళ్లపై లెక్కించదగ్గవిగా మిగిలిపోతున్నాయి. ప్రభుత్వ రంగంలో నియామకాలు తగ్గిపోవడం, ప్రైవేట్ రంగంలో కాంట్రాక్ట్ పద్ధతులు పెరగడం యువతలో భద్రతా భావాన్ని దెబ్బతీశాయి. కొత్త సాంకేతికతలు, ఆటోమేషన్ విస్తరణతో అనేక రంగాల్లో మనుషుల అవసరం తగ్గుతోంది. గ్రామీణ ప్రాంతాల యువత నగరాలకు వలస వెళ్ళి, తక్కువ వేతనంతో జీవితాన్ని నెట్టుకుపోతున్నారు. ఇదంతా వారి నైపుణ్యానికి తగ్గ గుర్తింపు లేకపోవడమే కాదు, పాలనాపరమైన లోపాల ఫలితమని నిపుణులు చెబుతున్నారు. ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ వరకు విద్యార్థులు ఎన్నో కష్టాలు పడుతూ చదువుకుంటున్నారు. కాని ఆ చదువుకు సరిపోయే ఉద్యోగం దొరకకపోవడం వాళ్లలో నిరాశ పెరుగుతోంది. దీనివల్ల మానసిక ఒత్తిడి, విదేశీ వలసల పట్ల ఆసక్తి, లేదా అసాంఘిక మార్గాల వైపు మళ్లే ధోరణి పెరుగుతున్నదన్న ఆందోళన కూడా వ్యక్తమవుతోంది.ప్రభుత్వం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, స్టార్టప్ ప్రోత్సాహం వంటి పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ, అవి గ్రామీణ స్థాయిలో సరిగా చేరడం లేదు. యువతకు అవకాశాలు కల్పించాలంటే కేవలం ఉద్యోగాలు సృష్టించడం కాదు, వృత్తి విద్యను, పరిశ్రమలను, స్థానిక వ్యాపారాలను కూడా బలపరచాలి. యువత అంటే దేశ శక్తి. ఆ శక్తి నిరాశలో మునిగితే దేశాభివృద్ధి ఎలా సాధ్యం అవుతుంది? అవకాశాలు తగ్గిపోతున్న ఈ కాలంలో యువతకు కొత్త మార్గాలు చూపించడం, వారి ఆశలను మళ్లీ వెలిగించడం సమాజం మొత్తం బాధ్యత.

# ఉద్యోగి దారుణ మృతి




**గురుగ్రామ్, నవంబర్ 1**

గురుగ్రామ్‌లో ఓ షూ షాప్‌లో జరిగిన చిన్న మాటామాట ఘర్షణగా మారి దారుణ మరణానికి దారి తీసింది. షాప్‌లో పనిచేసే ఇద్దరు ఉద్యోగుల మధ్య జరిగిన తగాదా క్రమంగా హింసాత్మకంగా మారి, ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. ఈ ఘర్షణలో తీవ్రంగా గాయపడిన ఉద్యోగి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ప్రాథమిక వివరాల ప్రకారం, వ్యక్తిగత విభేదాలు, చిన్నపాటి అవమాన భావన ఈ ఘర్షణకు కారణమని తెలుస్తోంది. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఘటనలో పాల్గొన్న మరో ఉద్యోగిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సంఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది. సహెూద్యోగుల మధ్య తగాదాలు హింసకు దారి తీస్తున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అధికారులు ఉద్యోగ స్థలాల్లో శాంతి వాతావరణం నెలకొనేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# నగరాల్లో పెరుగుతున్న కాలుష్యం

**- ప్రజా ఆరోగ్యానికి కొత్త సవాల్**

**- గాలి నాణ్యత దిగజారుతోంది - ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం - ప్రభుత్వ చర్యలు అవసరం**

**హైదరాబాద్, నవంబర్ 1**

నగరాలు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. అభివృద్ధి పేరిట రోడ్లు వెడల్పు అవుతున్నాయి, కట్టడాలు ఎత్తుకెళ్తున్నాయి, వాహనాల సంఖ్య ఆకాశాన్ని తాకుతోంది. కానీ ఈ అభివృద్ధి వెనుక దాగి ఉన్న అతి పెద్ద ప్రమాదం.. కాలుష్యం. గాలి, నీరు, నేల.. ప్రతి మూలలో విషం కలిసిపోతూ ప్రజల ఆరోగ్యాన్ని ముప్పు అంచుకు నెడుతోంది. పర్యావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో గాలి నాణ్యత సూచిక నిరంతరం "ప్రమాద స్థాయి"లోనే ఉంది. ఉదయం పూట స్కూల్‌కు వెళ్ళే పిల్లలు, బస్ స్టాప్‌లలో ఎదురుచూసే ఉద్యోగులు, బయట పనులు చేసే కార్మికులు అందరూ ఒకే గాలిని పీలుస్తున్నారు. కానీ ఆ గాలిలో ఆక్సిజన్ కంటే ఎక్కువగా కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డైఆక్సైడ్, ధూళి కణాలు ఉన్నాయి. ఆసుపత్రుల గణాంకాలు చూస్తే పరిస్థితి మరింత భయంకరంగా ఉంది. ఊపిరితిత్తుల వ్యాధులు, అలర్జీలు, చర్మ సమస్యలు, హృదయ సంబంధ వ్యాధులు పెరిగిపోతున్నాయి. వైద్యులు హెచ్చరిస్తున్నారు. గాలి కాలుష్యం ఇప్పుడు "నిశ్శబ్ద వ్యాధి"గా మారింది. నెమ్మదిగా, కానీ నిరంతరం మన శరీరాన్ని దెబ్బతీస్తోంది.ఇంకా ఆందోళనకర విషయం ఏమిటంటే ఈ కాలుష్యం కేవలం గాలిలోనే కాదు. నగరాల పరిసర నదుల్లో పారిశ్రామిక వ్యర్థాలు కలుస్తున్నాయి. వందల లీటర్ల వ్యర్థజలం శుద్ధి లేకుండా నేరుగా కాలువలలోకి చేరుతోంది. నీటి కాలుష్యంతో అనేక ప్రాంతాల్లో జీర్ణ సంబంధ, చర్మ సంబంధ వ్యాధులు విస్తరిస్తున్నాయి. చెత్తను సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల దుర్వాసనతో పాటు దోమలు, బ్యాక్టీరియా కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వం "గ్రీన్ సిటీ" పథకాలు, "హరిత హారం" కార్యక్రమాలు ప్రకటించినా, వాటి అమలు కాగితం మీదకే పరిమితం అయిపోయింది. రోడ్లు విస్తరించడానికి చెట్లు నరికి వేస్తారు, కానీ తిరిగి నాటే ప్రయత్నాలు తక్కువ. కాలుష్య నియంత్రణ బోర్డులు క్రమం తప్పకుండా రిపోర్టులు ఇవ్వకపోవడం, ఎమిషన్ టెస్టింగ్ కేంద్రాల నిర్లక్ష్యం వల్ల పరిస్థితి అదుపు తప్పుతోంది. నిపుణులు చెబుతున్నారు నగరాల్లో కనీసం 30 శాతం పచ్చదనం ఉండాలి. కానీ హైదరాబాద్ వంటి నగరాల్లో అది 8–10 శాతం కంటే ఎక్కువ కాదు. వాహనాల సంఖ్య ప్రతీ ఏటా 15 శాతం పెరుగుతుంటే, చెట్లు మాత్రం తగ్గిపోతున్నాయి. ఇది భవిష్యత్తులో హీట్ ఐలాండ్ ఎఫెక్ట్ ని మరింత పెంచుతుందని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితిని మార్పు చేయాలంటే కేవలం ప్రభుత్వ చర్యలు చాలు కావు. ప్రతి పౌరుడూ బాధ్యతతో వ్యవహరించాలి. ప్రజా రవాణాను ప్రోత్సహించడం, చెత్త దహనం ఆపడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, ప్రతి ఇంట్లో ఒక మొక్క నాటడం ఇవన్నీ చిన్నచిన్న అడుగులే అయినా, పెద్ద మార్పు తెస్తాయి. నగరాలు కాంక్రీటుతో నిండిపోతున్న ఈ కాలంలో "శ్వాస" అనే మాటే విలాసంగా మారిపోకముందే జాగ్రత్త పడాల్సిన సమయం వచ్చింది. అభివృద్ధి అనేది కేవలం భవనాల ఎత్తు కాదు మన గాలి, నీరు, భూమి ఆరోగ్యంగా ఉండటం కూడా అంతే ముఖ్యమని మనం మరవకూడదు.



# దారుణ హత్యగా మారిన సోషల్ మీడియా వివాదం



**నాగ్‌పూర్, నవంబర్ 1**

సోషల్ మీడియా వాదన ఒక యువ ఇంజనీరింగ్ విద్యార్థి ప్రాణాలను బలి తీసుకుంది. నగరంలోని ఘటా లేఅవుట్ ప్రాంతంలో నూర్ నవాజ్ హుస్సేన్ (22) అనే విద్యార్థిని, తన స్నేహితుడితో ఆన్‌లైన్‌లో జరిగిన చాట్‌లో వాగ్వాదం తర్వాత కలిసినప్పుడు ఘర్షణకు దారి తీసింది. కోపంతో ప్రతిద్వంద్వి కత్తితో దాడి చేసి హుస్సేన్‌ను అక్కడికక్కడే హతమార్చాడు. సీసీటీవీ ఫుటేజ్‌లో ఇద్దరి మధ్య మాటామాటలు తీవ్ర స్థాయికి చేరి, చివరికి హింసాత్మకంగా మారిన దృశ్యాలు రికార్డ్ అయ్యాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆయన కోసం గాలింపు ప్రారంభించారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, ఇద్దరి మధ్య స్నేహం కొద్ది వారాల క్రితమే చెడిపోయిందని, సోషల్ మీడియా వ్యాఖ్యలతో వివాదం మరింత ముదిరిందని పోలీ సులు తెలిపారు. ఈ సంఘటనతో యువతలో ఆన్‌లైన్ సంబంధాల భద్రత, వ్యక్తిగత గౌరవం పై చర్చ మళ్లీ తెరపైకి వచ్చింది.సోషల్ మీడియా వేదికలు స్నేహానికి వేదికలుగా నిలుస్తున్నా, అసహనంతో వ్యవహరిస్తే దారుణ పరిణామాలకు దారి తీస్తాయని పోలీసులు హెచ్చరించారు.

# తగ్గిన ఎల్‌పీజీ సిలిండర్ ధర



**న్యూఢిల్లీ, నవంబర్ 1**

ఎప్పటికప్పుడు పెరుగుతూ వినియోగదారులపై భారంగా మారిన వంటగ్యాస్ ధరలు ఈసారి కాస్త తగ్గి ఊరట కలిగించాయి. దేశవ్యాప్తంగా ఎల్‌పీజీ సిలిండర్ ధరలను చమురు సంస్థలు తగ్గించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గడంతో పాటు, డాలర్ మారకపు విలువల్లో స్థిరత్వం రావడం దీనికి ప్రధాన కారణంగా పేర్కొన్నాయి. కొత్త ధరలు నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. సబ్సిడీ లేని ఎల్‌పీజీ సిలిండర్ ధరలో సగటున రూ.30 వరకు తగ్గింపు చోటుచేసుకుంది. దీంతో ప్రధాన నగరాల్లో వినియోగదారులు కొంత ఉపశమనం పొందనున్నారు. హైదరాబాద్‌లో సిలిండర్ ధర రూ.903 నుండి రూ.873కు, ఢిల్లీలో రూ.898 నుండి రూ.868కు, ముంబైలో రూ.902 నుండి రూ.872కు, చెన్నైలో రూ.918 నుండి రూ.888కు తగ్గించాయి. గత కొన్ని నెలలుగా వంటగ్యాస్ ధరలు పెరిగి మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర భారం మోపాయి. ఇంధన ధరల పెరుగుదలతో పాటు రవాణా, అవసర వస్తువుల ధరలు కూడా ఎగిసిపడడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఈ సారి ధర తగ్గింపు ఆర్థిక ఒత్తిడిలో ఉన్న కుటుంబాలకు కొంత ఊరటనిచ్చేలా మారింది. చమురు పరిశ్రమ వర్గాల ప్రకారం, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మరింత తగ్గితే, రాబోయే రోజుల్లో గ్యాస్ ధరల్లో మరోసారి సవరణ జరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇక పండుగ సీజన్ నేపథ్యంలో ఈ తగ్గింపు గృహిణుల ముఖాల్లో చిరునవ్వు తీసుకువచ్చింది.

# శంషాబాద్‌లో వరదజలాలతో ఇబ్బందుల్లో ప్రజలు



**శంషాబాద్, నవంబర్ 1**


తాజా వర్షాల ధాటికి శంషాబాద్ మండలంలోని పలు కాలనీల్లో వరదనీరు నిలిచిపోయింది. రోడ్లు నీటమునిగిపోయి, ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా చిన్న గోల్కొండ, పెద్ద గోల్కొండ ప్రాంతాల్లో అండర్‌పాస్‌ల్లో నీటి మట్టం పెరగడంతో వాహనాలు ఆగిపో యాయి. విద్యార్థులు, ఉద్యోగులు పాఠశాలలకు, కార్యాల యాలకు వెళ్లేందుకు సవాళ్లు ఎదుర్కొంటు న్నారు. ఈ పరిస్థితిపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, శంషాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను వెంటనే స్పందిం చాలంటున్నారు. ప్రజల ఫిర్యాదుల మేరకు అధికారులు పరిస్థితిని పరిశీలించి, పంపింగ్ మిషన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వర్షపు నీరు పూర్తిగా తొలగించేందుకు కొన్ని గంటలు పట్టవచ్చని అంచనా. ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి రావడం ప్రజల్లో అసంతృప్తికి కారణమవు తోంది. సుస్థిర మురుగునీటి వ్యవస్థ లేకపోవడం, నిర్మాణ లోపాలే ప్రధాన కారణాలని నిపుణులు సూచిస్తున్నారు.

# భారత రేటింగ్‌కు ఎస్‌అండ్‌పీ గ్లోబల్ లిఫ్ట్

**న్యూఢిల్లీ, నవంబర్ 1**

ప్రపంచ ఆర్థిక పరిశీలనా సంస్థ ఎస్‌అండ్‌పీ గ్లోబల్ (%బాధ్రా +శ్రీశీఖ్రీ%) భారతదేశానికి సంబంధించిన రేటింగ్‌ను "%దీదీదీ%" స్థాయిలో పాజిటివ్ అవుట్‌లుక్‌తో మెరుగుపరచింది. గతంలో "స్టేబుల్"గా ఉన్న ఈ రేటింగ్‌కు ఇప్పుడు అప్‌గ్రేడ్ ఇవ్వడం భారత ఆర్థిక వ్యవస్థ స్థిరత్వానికి గుర్తిగా భావిస్తున్నారు. రేటింగ్‌లో ఈ మార్పు రావడానికి ప్రధాన కారణాలు దేశంలో స్థిరమైన వృద్ధి రేటు, పెట్టుబడుల పెరుగుదల, ముడిసరుకు సరఫరా నియంత్రణలో సమర్థత, ద్రవ్యోల్బణ నియంత్రణ వంటి అంశాలని సంస్థ ప్రస్తావించింది. ప్రపంచ మార్కెట్‌లో ఆర్థిక సంక్షోభాలు ఎదురైనా భారత ఆర్థిక వ్యవస్థ ఆ స్థాయిలో నిలబడగలదని ఈ నివేదిక పేర్కొంది.దేశ ఆర్థిక పరిపాలనలో నాణ్యమైన విధానాలు, డిజిటల్ మార్పులు, మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా ఈ రేటింగ్ పెరుగుదలకు సహకరించాయని నివేదిక పేర్కొంది.

# రికార్డు స్థాయికి యూపీఐ లావాదేవీలు




**న్యూఢిల్లీ, నవంబర్ 1**
భారతదేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవానికి ప్రతీకగా మారిన యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) కొత్త రికార్డును సృష్టించింది. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, అక్టోబర్ నెలలో యూపీఐ ద్వారా ఇప్పటివరకు ఎప్పుడూ లేని స్థాయిలో లావాదేవీలు జరిగాయి. గత నెలలో యూపీఐ ద్వారా మొత్తం 15 బిలియన్లకు పైగా లావాదేవీలు నమోదవగా, వాటి విలువ రూ.25 లక్షల కోట్లకు పైగా చేరింది. ఇది నెలవారీ లావాదేవీల పరంగా ఇప్పటి వరకు నమోదు అయిన అత్యధిక గణాంకమని తెలిపింది. ఈ వృద్ధికి పలు అంశాలు దోహదపడ్డాయి. పండుగ సీజన్ కారణంగా వినియోగదారులు ఆన్‌లైన్ షాపింగ్, ఈ-కామర్స్ సేల్స్, క్యాష్‌బ్యాక్ ఆఫర్లు, డిజిటల్ చెల్లింపుల సౌలభ్యం వంటివి అధికంగా ఉపయోగించడం ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. అంతేకాక, గ్రామీణ ప్రాంతాల్లో కూడా స్మార్ట్‌ఫోన్ వినియోగం పెరగడం, ఇంటర్నెట్ అందుబాటు విస్తరించడం, చిన్న వ్యాపారులు డిజిటల్ లావాదేవీల వైపు మళ్లడం వంటి అంశాలు యూపీఐ వృద్ధికి బలాన్నిచ్చాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 400కు పైగా బ్యాంకులు యూపీఐ సేవలను అందిస్తున్నాయి. గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి మొబైల్ యాప్‌లు యూపీఐ వినియోగాన్ని ప్రజల్లో మరింత విస్తృతం చేశాయి. చిన్న చెల్లింపుల నుండి పెద్ద లావాదేవీల దాకా ప్రజలు ఇప్పుడు యూపీఐని విశ్వసనీయమైన, వేగవంతమైన మార్గంగా ఎంచుకుంటున్నారు. డిజిటల్ ఇండియా లక్ష్యాన్ని చేరుకునే దిశగా యూపీఐ కీలక పాత్ర పోషిస్తోందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గత కొన్నేళ్లలో యూపీఐ ద్వారా జరిగే లావాదేవీలు గణనీయంగా పెరగడం, నగదు వినియోగం తగ్గడం డిజిటల్ చెల్లింపుల సంస్కృతిని బలపరుస్తున్నాయి.


అధికారులు పేర్కొన్నట్లు, రాబోయే నెలల్లో ఈ వృద్ధి రేటు మరింతగా పెరగవచ్చని, భవిష్యత్తులో యూపీఐ భారత ఆర్థిక వ్యవస్థకు మూలాధారంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# బంగారం మళ్లీ తగ్గింది కాని..



**హైదరాబాద్, నవంబర్ 1**
బంగారం ధరల్లో మరోసారి మార్పు చోటుచేసుకుంది. వరుసగా రెండో రోజు పసిడి ధరలు కాస్త తగ్గి వినియోగదారులకు ఉపశమనం కలిగించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలపడడం, అమెరికా బాండ్ యీల్డ్ పెరగడం, పెట్టుబడిదారులు సేఫ్ హేవెన్ ఆసెట్లపై ఆసక్తి తగ్గించడం వల్ల బంగారం ధరల్లో ఈ తగ్గుదల నమోదైంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,350కు చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,150 వద్ద నిలిచింది. హైదరాబాద్, ముంబై, చెన్నై మార్కెట్లలో కూడా ఇదే రేంజ్‌లో ధరలు కొనసాగుతున్నాయి. అదే సమయంలో వెండి ధరల్లో కూడా స్వల్ప మార్పు చోటుచేసుకుంది. కిలో వెండి ధర రూ.100 నుండి రూ.150 వరకు తగ్గి రూ.75,200 వద్ద ఉంది. మార్కెట్ నిపుణుల ప్రకారం, ఈ తగ్గుదల తాత్కాలికమని చెబుతున్నారు. ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయం, గ్లోబల్ ఆర్థిక అనిశ్చితులు, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు బంగారం ధరలను తిరిగి పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. సాధారణంగా ఈ తరహా పరిస్థితుల్లో పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారని, వచ్చే వారాల్లో ధరలు మళ్లీ ఎగబాకవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక దేశీయంగా పండుగ సీజన్ నేపథ్యంలో ఆభరణాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. జువెల్లర్స్ చెబుతున్నదేమిటంటే, “దీపావళి, కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఆభరణాల అమ్మకాలు పెరిగాయి. ధరలు తగ్గడంతో కొనుగోలుదారుల స్పందన కూడా పెరిగింది” అని. బంగారం పెట్టుబడులకు ఇది సరైన సమయమని కొంతమంది పెట్టుబడిదారులు కూడా భావిస్తున్నారు. అయితే నిపుణులు హెచ్చరిస్తున్నారు ం “తగ్గిన ధరలను చూసి తొందరపడి కొనుగోలు చేయకండి, మార్కెట్ స్థిరంగా ఉన్న తర్వాతే నిర్ణయం తీసుకోవడం మంచిది” అని. మొత్తానికి, ప్రస్తుతం బంగారం ధరలు కాస్త తగ్గినా, దీర్ఘకాలికంగా పెరుగుదల ధోరణి కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# వ్యాపారవేత్తగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు



**ముంబై, నవంబర్ 1**
బంగారం ధరల్లో మరోసారి మార్పు చోటుచేసుకుంది. వరుసగా రెండో రోజు పసిడి ధరలు కాస్త తగ్గి వినియోగదారులకు ఉపశమనం కలిగించాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ బలపడడం, అమెరికా బాండ్ యీల్డ్ పెరగడం, పెట్టుబడిదారులు సేఫ్ హేవెన్ ఆసెట్లపై ఆసక్తి తగ్గించడం వల్ల బంగారం ధరల్లో ఈ తగ్గుదల నమోదైంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.62,350కు చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.57,150 వద్ద నిలిచింది. హైదరాబాద్, ముంబై, చెన్నై మార్కెట్లలో కూడా ఇదే రేంజ్‌లో ధరలు కొనసాగుతున్నాయి. అదే సమయంలో వెండి ధరల్లో కూడా స్వల్ప మార్పు చోటుచేసుకుంది. కిలో వెండి ధర రూ.100 నుండి రూ.150 వరకు తగ్గి రూ.75,200 వద్ద ఉంది. మార్కెట్ నిపుణుల ప్రకారం, ఈ తగ్గుదల తాత్కాలికమని చెబుతున్నారు. ఇటీవల అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల నిర్ణయం, గ్లోబల్ ఆర్థిక అనిశ్చితులు, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు బంగారం ధరలను తిరిగి పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. సాధారణంగా ఈ తరహా పరిస్థితుల్లో పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారని, వచ్చే వారాల్లో ధరలు మళ్లీ ఎగబాకవచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక దేశీయంగా పండుగ సీజన్ నేపథ్యంలో ఆభరణాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. జువెల్లర్స్ చెబుతున్నదేమిటంటే, “దీపావళి, కార్తీక మాసం ప్రారంభం కావడంతో ఆభరణాల అమ్మకాలు పెరిగాయి. ధరలు తగ్గడంతో కొనుగోలుదారుల స్పందన కూడా పెరిగింది” అని. బంగారం పెట్టుబడులకు ఇది సరైన సమయమని కొంతమంది పెట్టుబడిదారులు కూడా భావిస్తున్నారు. అయితే నిపుణులు హెచ్చరిస్తున్నారు “తగ్గిన ధరలను చూసి తొందరపడి కొనుగోలు చేయకండి, మార్కెట్ స్థిరంగా ఉన్న తర్వాతే నిర్ణయం తీసుకోవడం మంచిది” అని. మొత్తానికి, ప్రస్తుతం బంగారం ధరలు కాస్త తగ్గినా, దీర్ఘకాలికంగా పెరుగుదల ధోరణి కొనసాగుతుందని మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు అండగా ఉంటాం

## నల్గొండ, సూర్యాపేటలో బీజేపీ నేతల పర్యటన



**నల్గొండ, నవంబర్ 1**
నల్గొండ, సూర్యాపేట జిల్లాలలో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు గ్రామాలు ముంపుకు గురై పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు నల్లమాడ రామచందర్ రావు ముంపు ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించారు. రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. రైతులు పంట నష్టంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. వర్షాల ప్రభావం కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందకపోవడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. రైతులకు తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ పర్యటనలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి వసుదేవరావు, కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గంగిడి మనోహర్ తదితరులు పాల్గొన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో బీజేపీ నేతలు రైతులకు ఆహారం, త్రాగునీరు, అవసరమైన సహాయం అందించేలా ఏర్పాట్లు చేశారు. రైతుల సమస్యలను కేంద్ర ప్రభుత్వానికి తీసుకెళ్లి నిధుల కేటాయింపుపై ప్రత్యేక దృష్టి పెట్టిస్తామని నల్లమాడ రామచందర్ రావు హామీ ఇచ్చారు.

# రూ.44 వేల కోట్ల రూపాయల మోసం



**న్యూఢిల్లీ, నవంబర్ 1**
దేశ బ్యాంకింగ్ రంగాన్ని కుదిపేసిన మరో భారీ ఆర్థిక మోసం వెలుగులోకి వచ్చింది. సీబీఐ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సంయుక్త దర్యాప్తులో రూ.44 వేల కోట్ల రూపాయల రుణ మోసం బయటపడింది. పలు ప్రముఖ బ్యాంకులను లక్ష్యంగా చేసుకుని, నకిలీ కంపెనీలు, తప్పుడు పత్రాలు, షెల్ అకౌంట్ల సహాయంతో ఈ భారీ మోసం జరిపినట్లు అధికారులు వెల్లడించారు. తాజాగా బయటపడిన వివరాల ప్రకారం, ఈ మోసంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 20కి పైగా కంపెనీలు ప్రమేయం ఉన్నట్లు తెలిసింది. వీరు బ్యాంకుల నుంచి భారీ రుణాలు తీసుకుని వాటిని ఉత్పత్తి, వ్యాపారం కోసం వినియోగించాల్సిన బదులు విదేశీ ఖాతాలకు మళ్లించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. కంపెనీలు కృత్రిమ లావాదేవీలు చూపించి ఆర్థిక నివేదికలను తారుమారు చేసినట్లు కూడా సమాచారం. సీబీఐ ఇప్పటికే దేశవ్యాప్తంగా 60కి పైగా ప్రాంతాల్లో సోదాలు నిర్వహించింది. ముంబై, ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, అహ్మదాబాద్ వంటి నగరాల్లో కీలకమైన పత్రాలు, హార్డ్‌డిస్క్‌లు, ఆర్థిక లావాదేవీల రికార్డులు స్వాధీనం చేసుకుంది. ఈ మోసంలో కొంతమంది బ్యాంకు అధికారుల ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మని లాండరింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి నిధుల ప్రవాహాన్ని ట్రాక్ చేస్తోంది. మోసానికి సంబంధించి బయటకు వచ్చిన వివరాలు చూస్తే, రుణాలు ప్రధానంగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ పేర్లతో తీసుకున్నట్లు తెలుస్తోంది. కానీ, ఆ రుణాలన్నీ నకిలీ ప్రాజెక్టులకు మళ్లించబడ్డాయి. కొంతమంది వ్యాపారవేత్తలు డైరెక్టర్ల పేరుతో నకిలీ కంపెనీలు నమోదు చేసి వాటి ద్వారా లావాదేవీలు జరిపినట్లు అధికారులు గుర్తించారు. ఆర్థిక నిపుణులు చెబుతున్నదేమిటంటే ం “ఇది కేవలం బ్యాంకు మోసం కాదు, వ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసే ఘటనే. బ్యాంకింగ్ రంగంలో కఠిన పర్యవేక్షణ వ్యవస్థ అవసరమని, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని” వారు సూచిస్తున్నారు. ప్రస్తుతం సీబీఐ మరియు ఈడీ సంయుక్త బృందాలు ఈ మోసానికి ప్రధాన సూత్రధారులుగా భావిస్తున్న వ్యక్తులపై విచారణను వేగవంతం చేశాయి. త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటన దేశవ్యాప్తంగా బ్యాంకింగ్, వ్యాపార వర్గాల్లో ఆందోళన కలిగించింది.

# సింగరేణి కంపెనీని అప్పుల బారిన పడేసిన రాష్ట్ర ప్రభుత్వం

## కార్మికుల భవిష్యత్తు రక్షణ మన బాధ్యత: కిషన్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 1**
తెలంగాణలోని సింగరేణి కొల్లీరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్) ఇప్పుడు రూ.42,000 కోట్ల భారీ అప్పు భారం మోస్తోందని కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దురవస్థకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలే పూర్తిగా బాధ్యులని ఆయన వ్యాఖ్యానించారు. గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయ ప్రయోజనాల కోసం సింగరేణిని పాలు పంచుకున్న విధానం, సంస్థ ఆర్థిక స్థితిని దెబ్బతీసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. “సింగరేణి కార్మికుల చెమట చిందించిన కష్టార్జిత సంపద ఇప్పుడు అప్పు భారంలో మునిగిపోతోంది. ఈ సంస్థ కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు ం వేలాది కుటుంబాల జీవనాధారం. సింగరేణి ఉద్యోగుల భవిష్యత్తు, వారి పిల్లల భద్రతను కాపాడే బాధ్యత మనందరిపైనా ఉంది,” అని కిషన్ రెడ్డి అన్నారు. సంస్థను మళ్లీ లాభదాయక మార్గంలోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సమర్థమైన చర్యలు తీసుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఇక పునరుత్పాదక ఇంధన రంగంలో తెలంగాణకు మరిన్ని అవకాశాలు లభిస్తున్నాయని కూడా కిషన్ రెడ్డి వెల్లడించారు. “తెలంగాణ రాష్ట్రంలోని 40,000 సోలార్ రూఫ్‌టాప్ సిస్టంల కేటాయింపుకు అనుమతి ఇచ్చినందుకు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టులు విద్యుత్ ఉత్పత్తిని పెంచడమే కాకుండా, సింగరేణి ప్రాంతాల్లో పర్యావరణ సుస్థిరతను కూడా పెంపొందిస్తాయి,” అని ఆయన పేర్కొన్నారు. సింగరేణి కంపెనీకి పునరుజ్జీవం ఇవ్వడం, పర్యావరణ హితమైన శక్తి ఉత్పత్తి వైపు తెలంగాణను దారితీసే ప్రయత్నాల్లో కేంద్రం ఎల్లప్పుడూ ముందుంటందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.



# ముచ్చటగా మూడోసారి?

జయాపజయాలతో సంబంధం లేకుండా భారీ చిత్రాల్లో ఆఫర్లను దక్కించుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నది అగ్ర కథానాయిక పూజాహెగ్డే. ప్రస్తుతం ఈ భామ తమిళంలో జననాయగన్, కాంచన-4 వంటి చిత్రాల్లో భాగమవుతున్నది. తాజా సమాచారం ప్రకారం పూజాహెగ్డే మరోమారు అల్లు అర్జున్‌తో కలిసి సందడి చేయనున్నట్లు తెలిసింది. వివరాల్లోకి వెళితే%ౌ% అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో ఓ సైంటిఫిక్ ఫిక్షన్ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. పునర్జన్మల నేపథ్యంలో సాగే ఫిక్షన్ చిత్రమిదని సమాచారం. దీపికా పదుకొణె కథానాయిక. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్‌కు ప్లాన్ చేస్తున్నారట. ఇందులో పూజాహెగ్డే నర్తించనుందని తెలిసింది. డీజే, అలవైకుంఠపురములో వంటి చిత్రాల ద్వారా బన్నీ, పూజాహెగ్డే సక్సెస్‌ఫుల్ కాంబినేషన్‌గా నిరూపించుకున్నారు. ఈ నేపథ్యంలో ముచ్చటగా మూడోసారి వీరిద్దరు స్క్రీన్‌షేర్ చేసుకోబోతుండటం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ విషయంలో చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఎప్పటికీ గుర్తుండిపోయే స్కూల్‌లైఫ్



పులివెందుల మహేశ్ హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన విభిన్న కథాచిత్రం 'స్కూల్ లైఫ్'. గంగాభవాని నిర్మాత. ఈ నెల 14న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని శనివారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఎన్నో కష్టనష్టాలకోర్చి ఈ సినిమా తీశామని, కథే ఈ చిత్రానికి హీరో అని, ఈ సినిమా టికెట్ కేవలం వంద రూపాయలు మాత్రమే ఉంటుందని దర్శకుడు, హీరో పులివెందుల మహేశ్ తెలిపారు. ఈ సినిమాలో కీలకపాత్ర పోషించిన ప్రముఖ నటుడు సుమన్ మాట్లాడుతూ 'నా మనసుకు దగ్గరైన సినిమా ఇది. ఇందులో రైతుగా నటించాను. టైటిల్ మాదిరిగానే ఎప్పటికీ గుర్తుండిపోయే సినిమా ఇది.' అని పేర్కొన్నారు. ఇంకా కథానాయికలు షన్ను, సావిత్రి కూడా మాట్లాడారు. ఆమని, మురళీధర్‌గౌడ్ ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: జి.జి.ధర్మ, సంగీతం: షేక్ బాజీ, నిర్మాణం: నైనిషా క్రియేషన్స్.

# క్రీడా నేపథ్యంలో కామెడీ



సుడిగాలి సుధీర్, దివ్యభారతి జంటగా రూపొందుతున్న క్రికెట్ నేపథ్యంలో సాగే కామెడీ ఎంటర్‌టైనర్ మొగుళ్ల చంద్రశేఖర్ నిర్మిస్తున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. అనుకున్న దానికంటే సినిమా బాగా వచ్చిందని, అందరూ మెచ్చే సినిమాగా నిలుస్తుందని త్వరలోనే టీజర్, పాటలు.. ఇలా అన్ని అప్‌డేట్స్‌తో ముందుకు రానున్నామని నిర్మాత మొగుళ్ల చంద్రశేఖర్ తెలిపారు. మొట్ట రాజేంద్రన్, స్వరదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వీ, ఆనందరామరాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణం: జైశ్నవ్ ప్రొడక్షన్స్, మహాతేజ క్రియేషన్స్.

# వసుదేవసుతం దేవం



మాస్టర్ మహేంద్రన్ హీరోగా రూపొందుతున్న విభిన్న కథాచిత్రం 'వసుదేవసుతం'. వైకుంఠ్ బోను దర్శకుడు. ధనలక్ష్మి బాదర్ల నిర్మాత. నిర్మాణం తుది దశకు చేరుకున్న ఈ చిత్రం త్వరలో విడుదలకానున్నది. ఈ సందర్భంగా ఈ సినిమా టైటిల్ సాంగ్‌ని మేకర్స్ విడుదల చేశారు. హీరో ఆకాష్ జగన్నాథ్ ఈ పాటను ఆవిష్కరించి చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. 'వసుదేవసుతం దేవం..' అంటూ సాగిన ఈ పాటను చైతన్య ప్రసాద్ రాయగా, మణిశర్మ స్వరపరిచారు. పవన్, శృతిక ఆలపించారు. పల్లె వాతావరణంలో దేవాలయ నేపథ్యంలో ఈ పాట చిత్రీకరించారు. ఈ పాటలో హీరోహీరోయిన్లు చూడముచ్చటగా ఉంటారని, మనసుల్ని కట్టిపడేసేలా కలర్‌ఫుల్‌గా ఈ పాటను చిత్రీకరించామని మేకర్స్ తెలిపారు. రిలీజ్ డేట్ త్వరలో ప్రకటించనున్న ఈ సినిమాలో అంబికావాణి, జాన్ విజయ్, సురేశ్‌చంద్ర మీనన్, ఈశ్వరలక్ష్మి, తులసి, రాజీవ్ కనకాల, శివన్నారాయణ, దువ్వాలి మోషన్ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: జిజ్జు సన్నీ, నిర్మాణం: రెయిన్‌బో సినిమాస్.

# రామ్ చరణ్ 'పెద్ది' నుంచి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ రిలీజ్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మా అనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2026 మార్చి 27న విడుదల కానుంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండగా, రత్నవేలు సినిమాటోగ్రఫీ, కొల్లా అవినాష్ ఆర్ట్ డైరెక్షన్, నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జగపతిబాబు, దివ్యేందు భట్టాచార్య వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.



Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

ఆదివారం www.thovvanews.com నవంబర్ 02

# విద్యతో అత్యున్నత స్థాయికి ఎదగాలి




## నలంద విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఘనంగా ఫ్రెషర్స్ డే....

## . ఘనంగా నిర్వహించిన కళాశాల కరస్పాండెంట్ డోలి సత్య నారాయణ

## ముఖ్య అతిథిగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్




**తొవ్వ ,మహబూబాబాద్ ,నవంబర్ 01:** ప్రతి విద్యార్థి విద్యపై మక్కువతోనే అత్యున్నత స్థాయికి ఎదగాలని నలంద విద్యా సంస్థల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ అన్నారు శనివారం కళాశాల ఆధ్వర్యంలోజిల్లా కేంద్రంలోని ఆర్ధి గార్డెన్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా S GF ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరయ్యారు .ఈ సందర్భంగాకళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణరావు మాట్లాడుతూ .విద్యపై మక్కువ పెంచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు విద్యార్థి అత్యున్నత స్థాయి పొందాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమంవుతుందని ప్రతి ఒక్క విద్యార్థి విద్యతోనే తన జీవితంలో ఉన్నత స్థానాన్ని చేరడానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ... విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులందరూ వారు అనుకున్న స్థానాన్ని చేరాలంటే చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకొని ముందడుగు వేయాలని అన్నారు అదేవిధంగా వారి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి మెదులుకోవాలని లక్ష్య న్నీ ఏర్పరచుకొని దాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలన్నారు జీవితంలో ప్రతి విద్యార్థి తన కుటుంబంతో పాటు సమాజ శ్రేయస్సుకు పాటుపడే విధంగా అత్యున్నత స్థానాలను చేరడానికి తన ఉన్నతమైన విద్యా దోహదపడుతుందని అన్నారు చదువు ప్రతి విద్యార్థికి సంపాదనే కాకుండా నిరుపేదల కు అండగా నిలబడే విధంగా మీ చదువులు ఉపయోగపడాలని అన్నారు. మీరు చదువుతున్నటువంటి నలంద డిగ్రీ పారామెడికల్ కాలేజీలకి ఇంకా అత్యున్నతమైన గుర్తింపును తెచ్చే విధంగా మంచి ర్యాంకులు సాధించ తల్లిదండ్రులకుకళశాలకు , మంచి పేరు తేవాలని అన్నారు.అనంతరం కళాశాల యజమాన్యం వచ్చిన అతిథులను శాలువాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో కళాశాలడైరెక్టర్ శ్రీమతి డోలి సాధన సత్యనారాయణ,%% కృష్ణ ప్రసాద్, గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సధానందం, బుర్ర గోవర్ధన్,తెలంగాణ ఉద్యమకారులు చాగంటి కిషన్, రచయిత, ఉపాధ్యాయులు మల్లేశం,కళాశాల యజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

## సిపిఎం మండల కార్యదర్శి ఇసంపేల్లి సైదులు



**తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 01:** మెంత తుఫాన్ తో వంటలు నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని మునిగల వీడు మదనతుర్తి గ్రామాలకు సంబంధించిన రైతుల పంటపొలాలను సిపిఎం ఆధ్వర్యంలో పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు వరి, పత్తి అనేక మంది రైతులు నష్టపోయారని తూతూ మంత్రంగా కాకుండా రైతాంగం పెట్టిన పెట్టుబడులను గుర్తించి ఎకరాకు 50 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రైతులు యూరియా బస్తాల కోసం అనేక అవస్థలు పడుతూ తమ పంట పొలాలను కాపాడుకుంటూ చేతికి వచ్చిన పంట తిని అన్నాన్ని గద్ద తన్నుక పోయినట్లుగా వర్షం వల్ల తీవ్ర నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి ఈరోజు రైతులు ఆత్మహత్యలు శరణ్యం అంటూ నిర్ణయాలను తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు తక్షణమే ప్రభుత్వం స్పందించి వ్యవసాయ అధికారుల చేత సర్వే నిర్వహించి రైతంగానికి నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పంట పొలాలను సందర్శించిన కార్యక్రమంలో రైతులు రమేష్

## నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో

## ఎమ్మెల్యే చిత్ర పటానికి పాలాభిషేకం.



**బయ్యారం,తోవ్వ,నవంబర్ 1.** బయ్యారం మండలం నామలపాడు గ్రామపంచాయతీలోని రావికుంటకు చెందిన పులిగుజ్జు మహేశ్వరి,రాజు దంపతుల నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం పిఎస్ఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ గృహ ప్రవేశం చేసుకున్న దంపతులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు యజమానురాలు మహేశ్వరి మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి ఇల్లు మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మల్లు భట్టి విక్రమార్క కి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకన్న పాలాభిషేకం చేసి కాంగ్రెస్ పార్టీ కి రుణపడి ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో వేల్పుల శ్రీనివాస్, నాగేశ్వరరావు,రామ్మూర్తి,సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లు లేని నిరుపేద మహిళల ఆవేదన స్థానిక ఎమ్మెల్యేకు పట్టదా...?

## దాచుకోవడానికి దోచుకోవడానికి రాలేదని చెప్పిన మాటలు నీటి మూటలేనా...?

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎండి యాకూబ్.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారుల నిరసన.



**తొర్రూరు నవంబర్ 01** గత 6 నెలలుగా సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద మహిళలు నిరసన తెలుపుతుంటే పేద మహిళల ఆవేదన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి పట్టదా....? దోచుకోవడానికి దాచుకోవడానికి రాలేదు సేవ చేయడానికి మాత్రమే వచ్చానని చెప్పిన మాటలు నీటి మూటలేనా...? అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకూబ్ ప్రశ్నించారు. శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని గోపల గిరి రోడ్డులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని సిపిఎం పార్టీ తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎండి యాకూబ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మాణాలు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గత ప్రభుత్వ%శీ% పంచకుండా ఇల్లు లేని నిరుపేదలను మోసం చేసిందని వారిని చిత్తుచిత్తుగా ఓడించి పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఎమ్మెల్యేగా గద్దెనెక్కి రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ఇండ్లు పంచకుండా కాలయాపన చేయడమేంటని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించేదాకా నేను మహిళను మహిళల పట్ల అంకితభావంతో ఉంటా మహిళల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పిన మాటలు నీటి మూటలేనా అని విమర్శించారు. దాచుకోవడానికి ోచుకోవడానికి నేను రాలేదు ప్రజలకు సేవ చేయడానికి వచ్చానని మైకు ముందు మాటలు మాట్లాడుతూ ఉన్నారు తప్ప తొర్రూరు మండల కేంద్రంలో ఏం అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. సేవ చేస్తారని సంకల్పంతో మాత్రమే ఎమ్మెల్యేగా గెలిపించడం జరిగిందని మహిళలు ఆరు నెలలుగా నిరసనలు ధర్నాలు వినతి పత్రాలు సమర్పిస్తున్న కూడా ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు చెవు మీద పేర్లు పారినట్టుగా కూడా లేదా అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా ఇండ్లు పంచాలని నిరసన చేస్తున్న మహిళల వద్దకు వచ్చి స్థానిక ఎమ్మెల్యే హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇల్లు లేని నిరుపేద మహిళలతో కలిసి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాటానికి నెల్లికుదురు మండలం సిఐటియు కార్యదర్శి పెరుమాండ్ల బాబు గౌడ్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు డోనుక దర్గయ్య, జమ్ముల శ్రీనివాస్, నాయకులు తిమ్మిడి రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ఎండి అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు శోభ, వరలక్ష్మి, భవాని, షమీనా, అమీనా, అరుణ, రేణుక, నాగమణి, రాధా, గడ్డల సాయిలు, మంజుల, నరేష్, అఖిల్, భరత్, సభ్యులు రేవూరి శీను, పల్లె పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# కందగిరి జాతరకు సర్వం సిద్ధం,

**మెడికల్ క్యాంపులు, త్రాగునీరు ఏర్పాటు,**

**రహదారివెంట వాటర్ క్యూరింగ్ చేయాలి,**

**వాహనాలకు పార్కింగ్ స్థలాలు కేటాయింపు,**

**ఎమ్మెల్యే ఆదేశాలపై పనులు సర్వం సిద్ధం,**

**ఎంపీడీవో కే వీరబాబు, తాసిల్దార్ విజయ,**

తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 1,





ఈనెల 5వ తేదీన జరిగే కందగిరి పర్వతం జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు సర్వం సిద్ధం చేసినట్లు మండల అభివృద్ధి అధికారి కె వీరబాబు, తాసిల్దార్ మండలం మెజిస్ట్రేట్ విజయ తెలిపారు, శనివారం కందగిరి పర్వతాన్ని సందర్శించిన అనంతరం తొవ్వ ప్రతినిధితో మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా కందగిరి పర్వతం పకృతి జాతర శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. భక్తులకు త్రాగునీరు మెడికల్ క్యాంపులు ఏర్పాటుకు స్థలాలను కేటాయించి చేసినట్లు తెలిపారు. భక్తులు వచ్చే వాహనాలకు పార్కింగ్ స్థలాలను కేటాయించినట్లు పేర్కొన్నారు. వన్ వే ట్రాఫిక్ ఏర్పాటు చేసినట్లు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ తెలిపారు. జాతీయ రహదారి తిరుమల బాయిల్డ్ రైస్ మిల్ ఎదురు రోడ్డు నుంచి గుట్ట దగ్గరకు వచ్చేందుకు, తిరుగు ప్రయాణికులు గుట్ట దగ్గర నుంచి కందికొండ వైపు వెళ్లే రోడ్డు నుంచి కందికొండ రోడ్డుకు వెళ్లేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణానికి వచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో పకృతి వాతావరణంలో కందగిరి పర్వతం ఇచ్చే ప్రకృతిని ఆస్వాదించి స్వామి వారి తీర్థప్రసాలు స్వీకరించి వారి వారి గమ్యస్థానాలకు క్షేమంగా చేరుకోవాలని కోరుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ జాతర పరిశీలనలో సిరోలు ఎంపీడీవో గౌస్. రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు నెల్లూరు రవికుమార్, లక్ష్మీ రెడ్డి, ఏపీవో భూపాల్ రెడ్డి. పంచాయితీ కార్యదర్శులు రాము నాయక్, నరేష్, అశోక్, దువ్వ సైదులు. చందు. తదితరులు పాల్గొన్నారు.

# విప్లవం ద్వారానే సమ సమాజ స్థాపన.

## -నందగిరి వెంకటేశ్వర్లు,ఊకే పద్మ.

బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 1.



నూతన ప్రజాస్వామ్య విప్లవం ద్వారానే సమ సమాజం ఏర్పడుతుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,ఊకే పద్మ అన్నారు.నవంబర్ 1 నుండి 9 వరకు జరిగే అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా బయ్యారం మండల కేంద్రంలో గడ్డం వెంకట్రామయ్య కుమారుడు గడ్డం వైజేశ్వరరావు,కాచనపల్లి స్తూపం వద్ద పార్టీ సీనియర్ నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం, తెలంగాణ సాయుధ పోరాట అమరవీరులు స్థూపం వద్ద తుడుం వీరభద్రం,తుడుం రామన్న స్మరక స్థూపం వద్ద పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పూకే పద్మలు జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు,ఊకే పద్మ మాట్లాడుతూ నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతనికై కొనసాగుతున్న గోదావరిలోయ ప్రతిఘటన పోరాటంలో అనేకమంది విప్లవ వీర కిశోరాలు తమవేడి నెత్తురును చిందించిరాజ్యహింస పోలీస్ నిర్బంధం బూటకపు ఎన్కొంటర్లలో అమరులై ఎర్రజెండాకు మరింత ఎరుపు రంగు నూద్దరిని అన్నారు.ఆదివాసి గిరిజన పేద ప్రజల విముక్తి కోసం గత 50 సంవత్సరాల నుండి అసమాన త్యాగాలు చేస్తూ పోడు భూముల పోరాటాలు,ఫారెస్ట్ దోపిడీ దౌర్జన్యాలకు,పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించి ప్రజల పక్షాన నిలిచారని వారు కొనియాడారు.ఏజెన్సీ ప్రాంతాలలో రోడ్లు,మంచినీటి సౌకర్యం,చెరువులు, కుంటలు,బడులు,గ్రామాలలో వీధి రోడ్లు,విద్యుత్ సౌకర్యం వంటి అభివృద్ధి పనులను చేసి నిస్వార్ధ సుపరిపాలనను అందించిన చరిత్ర సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి ఉంది.అంతే కాకుండా ప్రజలకు లక్షలాది ఎకరాల భూములను పంచిన చరిత్ర న్యూ డెమోక్రసీ పార్టీకి ఉందని, ఆ క్రమంలో ఎంతోమంది వీరులు రక్తర్పణ చేశారనిఈ ప్రాంతంలో దొరన్న,ఎల్లన్న,బాటన్న,కోటన్న, నంబూరి సీతారామారావు,సుసేనా, తుడుం రామన్న,రామ గుండాల అమరవీరులు,ఇర్సులాపురం అమరవీరులు,వేములపల్లి వెంకటప్పయ్య,గడ్డం నర్సయ్య,తమ్మిశెట్టి కమలక్క, బిళ్ళకంటి చంద్రన్న,నేతకాని రామన్న, నెమలి రాంబాబు,రాత్తారపు రాంబాబు లాంటి వారు పేద ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారన్నారు.ఇప్పటికైనా ప్రజలు వాస్తవాలను గ్రహించి ప్రజల హక్కుల కోసం దోపిడి అసమానతలు లేని నూతన సమాజం కోసం జరుగుతున్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలకు బాసటగా నిలిచి అమరులు చూపిన బాటల్లో పయనించాలి.అదే అమరవీరులకు మనం అర్పించే నిజమైన నివాళి అని వారన్నారు.ఈ కార్యక్రమంలో దొరన్న కుటుంబ సభ్యులు,తుడుం వీరభద్రం,చింతా వెంకన్న,నేతకాని రాకేష్,మింగు భగవాన్,ఏపూరి వీరభద్రం,గుండెబోయిన లింగమల్లు, దొడ్డి తిరుమలేష్,యాకుబ్ పాషా, ధరావత్ మంగీలాల్,బొల్లం సోమక్క,మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కవిత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ మండలంలో పర్యటన.

బయ్యారం,తోవ్వ,నవంబర్ 1.



బయ్యారం మండలం ఇర్సులాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఏనుగులు ఐలయ్య తల్లి బతుకమ్మ మరణించగా వారి దశదిన కర్మలకి హాజరై వారి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు.ఏనుగులు ఐలయ్య వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్నిచ్చి వారి అమ్మ కోల్పోయిన బాధనుండి త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలో తిరిగి అడుగుపెట్టి పార్టీ బలోపేతానికి కృషి అన్నారుబయ్యారం మండల కేంద్రంలో ఇటీవల కాలంలో అధికార



కాంగ్రెస్ పార్టీ రౌడీషీటర్లు అల్లరి మూకల చేతులలో అత్యాయత్న ప్రయత్నం జరిగిన బయ్యారం టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి నిరసన దీక్ష శిబిరాన్ని సందర్శించి నాయిని శ్రీనివాస్ రెడ్డికి మద్దతు తెలిపారు.దీక్షా శిబిరం నుండి హరిప్రియ మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికార పార్టీ సీనియర్ నాయకులు నాయిని శ్రీనివాస్ రెడ్డి మీద అత్యాయత్నం జరిగి 47 రోజులు కావస్తున్న బయ్యారం మండల పోలీస్ యంత్రాంగం కాలయాపన చేస్తూ కేసును పక్క ద్రోవ పట్టించే విధంగా చేస్తున్నారు.కావున బాధితుడైన నాయిని శ్రీనివాస్ రెడ్డికి తక్షణమే న్యాయం చేసి దాడికి పాల్పడిన వారిని తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కి తరలించాలని ఆమె కోరారు.బిఆర్ఎస్ పార్టీ నాయకుల మీద చిన్న కేసైనా హుటాహుటిగా కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించే పోలీసు యంత్రాంగం ఈ కేసు విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.ఇటీవల కురిసిన మొ%శీ%థా తుఫాన్ వలన మున్నేరు పరివాహక ప్రాంతాల పంట పొలాలను సందర్శించారు.రైతులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ పంట పొలాల నుండే జిల్లా యంత్రాంగానికి మండల అధికారులకు ఫోన్లు చేసి నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అంచనా వేసి నివేదిక తయారు చేసి ప్రభుత్వం నుండి సహాయం అందేలా చూడాలన్నారు.రైతులకు నేనున్న అని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాతా గణేష్ గంగుల సత్యనారాయణ,బానోతు మురళి కృష్ణ,బానోతు లక్ష్మణ్ నాయక్, రేపాకుల వెంకన్న,వజ్జ భద్రయ్య జరుపుల శ్రీనివాస్,ఆంగోత్ శ్రీకాంత్, నాగరాజు,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ కు దెబ్బతిన్న పంటల రైతులను ఆదుకోవాలి,

**నోటు కాడికి వచ్చిన పంట నీటిపలాయే,**

**మహిళా రైతు శాగాని ఉమ,**



తొవ్వ న్యూస్ ప్రతినిధి, కురవి నవంబర్ 1,

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నోటి కాడికి వచ్చిన పంట నీటి పాలైందని మహిళా రైతు శాగాని ఉమ అన్నారు, శనివారం మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు శాగాని ఉమ భారీ వర్షాలకు వరి పొలం నేలమట్టం కావడంతో పడిపోయిన వారిని నిలవబెట్టి కట్టలు కట్టుతూ తమ ఆవేదనను కన్నీటి పరిత్యంతో తమ గోడును తొవ్వా ప్రతినిధితో వెళ్లబోసుకుంది. ఎండనక వాననక ఆరుగలం కష్టపడి వేలాది రూపాయలు ఖర్చుపెట్టి పంట పండించుకుని పంట పురుగులు దోమ కాటు బారి నుండి తప్పించుకొని నోటికి వచ్చిన పంట వరుణ దేవుడు ఆగ్రహంతో పంట నీటిపాలైందని అన్నారు. ఇంకొక 20 రోజులు అయితే అంత చేతికి వచ్చేదని అన్నారు. మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం త్వరగా ఆదుకొని చేయూతనివ్వాలని కోరారు. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుంది ప్రజలు బాగుంటారు ప్రపంచ దేశాలకు అన్నం పెట్టే రైతు క్షేమంగా ఉండాలని ప్రభుత్వాలు ఆకాంక్షించి త్వరగా నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.



# బయ్యారం జూనియర్ కళాశాలలో ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం.




**బయ్యారం,ప్రభాత వార్త,నవంబర్ 1.**

బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టాలు,యాంటీ ర్యాగింగ్, అమ్మాయిల వేధింపుల వలన కలిగే నష్టాలు గురించి బయ్యారం పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్ఐ మైబుభి పాల్గొని మాట్లాడుతూ కళాశాలలోనీ విద్యార్థులతో ఫోక్సో చట్టం గురించి దానివల్ల కలిగే నష్టాలు,ర్యాగింగ్ వల్ల కలిగే ఇబ్బందుల గురించి,బాలికల వేధింపుల వలన కలిగే నష్టాల గురించి విద్యార్థులు అవగాహనా కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజమణి,పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ లో ఉచిత హోమియో వైద్య శిబిరం



తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 01: ఆయుష్ శాఖ తెలంగాణ ప్రభుత్వం మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ హోమియో డిస్పెన్సరీ మన్నెగూడెం వారి నిర్వహణలో హోమియో వైద్య శిబిరం ఈనెల మూడవ తారీకు సోమవారం మహబూబాబాద్ లోని స్థానిక మార్వాడి భవన్ నందు నిర్వహించబడునని ఆయుష్ శాఖ మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ పి కిరణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి శిబిరంలో క్యాంప్ ఇంచార్జ్ డాక్టర్ బి. రామకృష్ణ, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ బి.శ్రవణ్ కుమార్, హైదరాబాద్ నుంచి ప్రత్యేక వైద్య నిపుణులు తమ సేవలు అందించడానికి విచ్చేయుచున్నారని తెలిపారు. అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు తగిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా హోమియో మందులు అందజేస్తారన్నారు. ఇట్టి శిబిరాన్ని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ప్రారంభిస్తారు. ప్రజలు ఇట్టి శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# మానుకోట గడ్డ నుండి జస్టిస్ గవాయి పై జరిగిన దాడికి నిరసనగా చలో హైదరాబాద్ కు తరలివెళ్తున్న నాయకులు

### పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జస్టిస్ గవాయి పై జరిగిన దాడికి భారి నిరసన ర్యాలీ

తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 01:



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ఎమ్.ఆర్.పీ.ఎస్, ఎమ్.ఎస్.పీ, వీ.ఎచ్.పీ.ఎస్ అనుబంధ సంఘాల జిల్లా ఇంచార్జి ముమ్మడి వరపు చిన్న సుబ్బారావు,జాతీయ నాయకులు ఎమ్.ఎస్.పీ గుగ్గిళ్ళ పీరయ్య మాట్లాడుతూ గౌరవ పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు జస్టిక్ గవాయి పై జరిగిన దాడినీ ఖండిస్తూ ఇందిరా పార్కు నుంచి సెక్రటరీ ఏరియా బాబు జగ్జీవన్ రావు విగ్రహం వరకు సౌత్,ఇండియా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ,కేరళ,తమిళనాడు,కర్ణాటక ప్రజలతో భారి ర్యాలీ తో,నిరసన,తెలియజేయచేస్తూ,గవాయి పై దాడి చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసి చట్ట పరమైన చర్య తీసుకోవాలి,భారత రాజ్యాంగన్నీ కాపాడాలని కోరుతూ దాడి చేసిన వ్యక్తిపై చర్య తీసుకొని ఎడల మళ్లీ దేశ వ్యాప్త కంగా ఢిల్లీ లో భారీ ఎత్తున శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తూ, ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతావని హెచ్చరించడం జరుగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్. ఆర్.పీ.ఎస్ కో కన్వీనర్ ఇస్సంపెల్లి సాయికుమార్, ఎమ్.ఎస్.పీ జిల్లా కన్వీనర్ కందిపాటి బిక్షపతి వి. హెచ్.పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండి పాషా,మహబూబాద్ టౌన్ ఎమ్.ఆర్.పీ.ఎస్ కన్వీనర్ శేషం కిరణ్,టౌన్ అధికార ప్రతినిధి కపిల్ దేవ్ ప్రముఖ జర్నలిస్ట్ కొత్తపల్లి కిషోర్,ఎమ్ ఆర్ పీ ఎస్ యువ నాయకులు దర్శనం వీరన్న,బొడ్డు మహేందర్,దూడపొంగు శ్రీను,వెలుపల రాము ఎమ్.ఆర్ పీ ఎస్ సీనియర్ నాయకులు సుగ్రీవ,దర్శనం నవీన్,జిలకర శ్రీధర్,చెడుపాక యాకన్న,మధు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గజాతర వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

తొవ్వ ప్రతినిధి ఇబ్రహీంపట్నం నవంబర్ 1



నవంబర్ 5 నుండి ప్రారంభమయ్యే ఆరుట్ల బుగ్గరామలింగేశ్వర స్వామి జాతర (బుగ్గజాతర) ఉత్సవాల సందర్భంగా అందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులు ఆరుట్ల మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ మార లక్ష్మణ్ కంబాలపల్లి బుగ్గరాములు కోరే బాబు పాండాల శ్రీనివాస్ రావుల నాగరాజు భాస్కర్ రైనా ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు

# పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

తొవ్వ, మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 01:



మహబూబాబాద్ జిల్లాలోని కేజీబీవీ, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మహబూబాబాద్ మండలం శనిగాపురం, మహబూబాబాద్ పట్టణం లోనీ (కేజీబీవీ) కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఉన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లల అభ్యసన సామర్థ్యాలు, తరగతి గదులు, కిచెన్ షెడ్డు, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, పరిసరాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదిలో విద్యను



అభ్యసిస్తున్న విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు ఉపాధ్యాయులు బోధిస్తున్న పాఠ్యాంశాల వివరాలను స్వయంగా పిల్లలను అడిగి తెలుసుకున్నారు. విద్యాశాఖ బలోపేతానికి నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య బోధనలు అందించడం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ తరగతి గదులు, తదితర సాధనాల ద్వారా ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించేందుకు విద్యార్థి యొక్క సామర్థ్యాలను వెలికి తీయడం కోసం అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ఉపాధ్యాయులు వారి యొక్క మేధస్సును వెలికితీయడానికి కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం పక్కాగా ఉదయం బ్రేక్ ఫాస్ట్ లంచ్ డిన్నర్ ఏర్పాటు చేయాలని, నాణ్యమైన ఆహార పదార్థాలనే వంటలకు ఉపయోగించాలని, వంట సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, షెడ్యూల్ ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య నివేదికను సిద్ధం చేసుకుని వారి యొక్క మానసిక, ఆరోగ్య, స్థితిగతులను నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించారు. పరిసరాలను నిత్యం పరిశుభ్రముగా ఉంచుకుంటూ సానిటేషన్ నిర్వహించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు అందించే పౌష్టిక ఆహారం తోపాటు పాటల ద్వారా విద్యను వారికి అర్థమయ్యే విధంగా అందించాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, కేంద్రం పరిధిలోని చిన్నపిల్లలు, బాలింతలు, గర్భిణీలకు బలవర్ధకమైన ఆహార వస్తువులను అందిస్తూ ఉండి వారి యొక్క హెల్త్ ప్రొఫైల్ ను మెయింటైన్ చేయాలన్నారు.శ్యామ్, మ్యామ్ పిల్లల యొక్క స్థితిగతులను గమనిస్తూ ఉండాలన్నారు. అన్ని వసతి గృహాలలో హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, పక్కాగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్ రావు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# దోపిడి వ్యవస్థ కూల్చడమే అమరులకు నిజమైన జోహార్లు

## సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి

తొవ్వ, నెల్లికుదురు, నవంబర్ 01

తరతరాలుగా పేద, సామాన్య ప్రజానికం పై సాగుతున్న దోపిడీ నిఅంతం చేయటమే అమరులకు నిజమైన నివాళి అని సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. మండలంలోని నెల్లికుదురు, రావిరాల, ఆలేరు, మేచరాజుపల్లి గ్రామాల వద్ద కామ్రేడ్ బట్టు అంజన్న (సురేష్)గుదే గణపతి స్తూపాలపై జెండాలు ఆవిష్కరింనారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రవి ప్రసంగిస్తూ భారతదేశంలో పేదలపై సాగుతున్న దోపిడీ వివక్షతలకు వ్యతిరేకంగా విలువైన ప్రాణాలు అర్పించిన వీరులను నవంబర్ 1 నుండి 7 వరకు స్మరించుకుంటామని అన్నారు. ఈ క్రమంలో ప్రజలను వేధిస్తున్న పేదరికం నిరుద్యోగం ఆకలిఛావులు వలసలపై పోరాటాలను తీవ్రతరం చేయాలని అన్నారు. కష్టాలు లేని దోపిడీ లేని నూతన సమాజాన్ని సాధించడానికి నేటి యువత పెద్ద ఎత్తున రావాలని ఆహ్వానించారు. పేదలు వారి సమస్యల పట్ల నేటి పాలకవర్గాలు మోసలి కన్నీరు కారుస్తూ కాలయాపన చేయటం తప్ప నిర్ధిష్ట కార్యచరణ లేదని అన్నారు రైతులు కూలీలు కార్మిక వర్గం విద్యార్థులు మహిళలు ఐక్యమై తమపై సాగుతున్న దోపిడీకి వ్యతిరేకంగా వర్గ పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎంల్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి మంజంపల్లి వీరన్నమాట్లాడుతూ ఇటీవల కురిసిన తుఫాను బాధితరహితంగానే ఆదుకోవాలని ఎకరాకు 35వేల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంల్ తొర్రూరు డివిజన్ నాయకులు జక్కుల కేశవులు, రవీందర్, లింగస్వామి, యాకయ్య మండల నాయకులు ఈర్ల వెంకన్న కావటి రమేష్ తో పాటు కేశవులు రవీందర్ లింగస్వామి వెంకన్న రాజు అనిల్ మల్లేశం తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా తెలంగాణ పబ్లిక్ స్కూల్:

### మా పిల్లలు ఈ పాఠశాలలో చదవడం మా అదృష్టం.

### అన్ని విధాలుగా సంతృప్తికరం ఉపాధ్యాయుల పనితీరు భేష్

### PTM లో తల్లిదండ్రుల అభిప్రాయం ఎస్ డి ఎఫ్ పద్మ షా ఏ ఎస్ డి ఎం సి కంబాల పల్లిభాస్కర్




తొవ్వ, ప్రతినిధి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 1

తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఆరుట్ల ప్రీ ప్రైమరీ విభాగంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశంలో SDF మెంబర్ పద్మజ షా మేడం మాట్లాడుతూ నాణ్యమైన విద్య, గుణాత్మకమైన విద్య అందించడంలో, వసతులు కల్పించడంలో, ఉపాధ్యాయుల్ని ఎంపిక చేయడంలో, విద్యార్థుల కోసం ఆట వస్తువులు విషయంలో,పరిశుభ్రత లాంటి దాంట్లో ఎలాంటి రాజీ పడలేదన్నారు, తల్లిదండ్రుల సహకారం అదే స్థాయిలో ఉన్నందుకు చాలా సంతోషం వ్యక్తం చేశారు.. ASDMC మెంబర్ కంబాలపల్లి భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులను యూనిఫాంలో పాఠశాలకు పంపాలని, పుస్తకాలు కొనాలని క్రమశిక్షణతో మెలగాలని పాఠశాలకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందజేయాలని అన్నారు... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఆరుట్ల పాఠశాలను అదే స్థాయిలో ఉంచడం కోసం పూర్తి సహకారం అందజేసి 24 గంటలు అందుబాటులో ఉంటానని అన్నారు... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ గౌడ్, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ జహీం ASDM కమిటీ సభ్యులు పారిజాత, లాలాగారి జంగయ్య నూకం రాజు ముదిరాజ్,చిందం శ్రీశైలం, ఉపాధ్యాయులు దివ్య ప్రణతి ప్రియాంక వైష్ణవి లు పాల్గొన్నారు..



# రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు



యాదాద్రి జిల్లాబీరామన్నపేట:నవంబర్ 1:

ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య(52)వ జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దావునూరి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శిలు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ మండల కార్యదర్శులు గన్నేబోయిన మధు, బాత్క నరేష్, రేపాక లింగస్వామి,



# అయ్యో అనేవారే కానీ, ఆదుకునేవారే లేరు

యాదాద్రి జిల్లా :రామన్నపేట: తొవ్వ ప్రతినిధి నవంబర్ 1 :



నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలు, వరదలతో చేతికందివచ్చిన పంట పూర్తిగా నీళ్లపాలౌతోంది. కళ్లముందే రైతుల ఆరుగాలం కష్టం నీళ్లపాలౌతుంటే ఏమీచేయలేని దయనీయ పరిస్థితి కంటతడి పెట్టిస్తోంది. ఆగని వర్షంతో రైతాంగానికి తీరని కష్టం ఏర్పడుతోంది. పంటను ఎలా కాపాడుకోలో తెలియక దిక్కుతోచని పరిస్థితులు నెలకొనడంతో రైతులు కుటుంబ వ్యాప్తంగా కంట కన్నీరు పెడుతున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనపల్లి గ్రామానికి చెందిన రైతు నక్క యాదయ్య వ్యవసాయ పొలం చిట్యాల మండలం శివనేనిగూడెం రెవెన్యూ పరిధిలో కలదు . ఈ వ్యవసాయ పొలం సుమారుగా చేతికొచ్చిన పంట రెండు ఎకరాల వరి పొలం నీట మునిగింది.రైతు అప్పుచేసి వ్యవసాయాన్ని నమ్ముకోని జీవిస్తున్న తరుణంలో అకాల వర్షం తోటి పంట నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లింది ఏమి చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో రైతు గగ్గోలు పెడుతుండు. నీట మునిగిన చేను పోను, మిగతాదైనా చేతికొస్తుందేమోనంటే అది లేదు. ఉన్న కాస్త పొలంలో వరి పైరు నీటిలో తేలాడుతుంది ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఆకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను గుర్తించి తగు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు.

# జూబ్లీ గడ్డ పై ఎగిరేది కాంగ్రెస్ జెండా నే

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కై విస్తృతంగా ఇంటింటి ప్రచారం చేస్తున్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 02బీ



జూబ్లీ గడ్డ పై ఎగిరేది కాంగ్రెస్ జెండా అని ఎవరెన్ని ప్రయత్నాలు చేసిన నవీన్ యాదవ్ గెలుపుని ఆపలేవని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు శనివారం జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచార నేపథ్యంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు ముందుగా



యూసుఫ్‌గూడ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కలిసి తొలుత స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే శంకర్ గారితో కలిసి విస్తృత ప్రచారం ప్రారంభించారు.ప్రచారంలో భాగంగా ప్రజలను కలిసిన వారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నమ్మకం గెలుచుకుందని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా అయ్యాక రాష్ట్రంలో ప్రజల జీవన విధానం మారిపోయిందన్నారు . ప్రతి వర్గం అభివృద్ధి పథంలో నడుస్తోంది. ఇప్పుడు ఆ అభివృద్ధి జూబ్లీహిల్స్‌కి చేరాలంటే మన అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిచి తీరాలన్నారు రు..ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మైనారిటీ నాయకులు పాల్గొని ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు..

# శ్వేత నాగుకు అరుదైన సర్జరీ..

## -పడగపై గాయానికి 8 కుట్లు వేసిన డాక్టర్లు!

**తొవ్వ ,విశాఖపట్నం, నవంబర్ 1 :**



వైజాగ్‌లోని ఇందిరా గాంధీ జూలాజికల్ పార్కులో ఓ అరుదైన శస్త్రచికిత్స నిర్వహించారు. గాయపడ్డ శ్వేత నాగుపై వైద్యులు ప్రత్యేక సర్జరీ చేసి ప్రాణాలు కాపాడారు. ఈ ఘటన జిల్లాలో ఆసక్తికర చర్చనీయాంశంగా మారింది.సమాచారం ప్రకారం ు మంగళవారం సాయంత్రం స్థానికులు అడవిలో గాయపడిన శ్వేత నాగును గుర్తించి అటవీ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే రెస్క్యూ బృందం అక్కడకు చేరుకుని నాగును సురక్షితంగా జూలోకి



తరలించింది. వైద్యులు పరీక్షించగా పడగపై గంభీరమైన గాయం ఉన్నట్లు గుర్తించారు.దాంతో వెటర్నరీ నిపుణులు అత్యంత జాగ్రత్తగా ఆపరేషన్ నిర్వహించి ఆ ప్రాంతంలో 8 కుట్లు వేశారు. సుమారు రెండు గంటలపాటు కొనసాగిన ఈ సర్జరీ విజయవంతంగా ముగిసిందని డాక్టర్లు తెలిపారు. నాగు ప్రస్తుతం ఆరోగ్యంగా కోలుకుంటోందని, పూర్తిగా కోలుకున్న తర్వాత మళ్లీ అడవిలో విడిచిపెట్టే అవకాశం ఉందని తెలిపారు.ఇంత అరుదైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులపై ప్రశంసల వర్షం కురుస్తోంది. జూ సిబ్బంది, వైద్య బృందం శ్రద్ధతో వ్యవహరించడంతో శ్వేత నాగు ప్రాణాపాయం నుంచి బయటపడిందని అటవీ అధికారులు తెలిపారు.

# వైన్ షాప్ వచ్చింది...! ఉద్యోగం పోయింది..!!

**తొవ్వ ,ప్రతినిధి ,నవంబర్ 02:**



మహబూబ్‌నగర్ జిల్లా రాంనగర్ బాలికల ఉన్నత పాఠశాలలో పీఈటీ గా పనిచేస్తున్న పుష్ప పేరుతో ఆమె భర్త ఇటీవల మద్యం టెండర్ వేయగా వారికి ధర్మపూర్ వైన్‌షాప్ లక్కీ డిప్‌లో దక్కింది. ఇందుకు సంబంధించి పుష్ప అధికారుల సమక్షంలో సంతకం చేసి తదనంతర ప్రక్రియను సైతం పూర్తి చేశారు. అయితే ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మద్యం టెండర్లు దక్కించుకోవడానికి అర్హులు కాదని నిబంధనలు ఉండడంతో ఓ వ్యక్తి టెండర్ల ఖరారు రోజునే అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ అంశం మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ నేపథ్యంలో అధికారులు ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని విచారణ జరిపారు. పీఈటీ పుష్ప మద్యం టెండర్ల దాఖలు నుంచి షాపు దక్కేవరకు చేసిన ప్రక్రియలకు సంబంధించి అన్ని ఆధారాలు సేకరించి నివేదించగా పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్‌కుమార్ ఇవాళ పీఈటీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# కార్మికుల అండగా సీఐటీయూ జెండా - మాణిక్

**తొవ్వ ,పటాన్ చెరు, నవంబర్ 1:**



కార్మికులు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని సీఐటీయూ నేతలు పిలుపునిచ్చారు. పాశమైలారం పారిశ్రామిక వాడలోని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ వద్ద శనివారం సాయంత్రం సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కే.రాజయ్య, సీఐటీయూ కార్యదర్శి జి.సాయిలు, యూనియన్ అధ్యక్షుడు అతిమేల మాణిక్ పాల్గొన్నారు.బిస్లరీ కార్మికులు చట్టబద్ధంగా యూనియన్‌ను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని నేతలు పేర్కొన్నారు. కార్మికుల భద్రత, సంక్షేమమే సీఐటీయూ ప్రధాన లక్ష్యమని, కార్మిక హక్కుల సాధన కోసం సంస్థ ఎన్నో పోరాటాలు సాగించిందని గుర్తుచేశారు. యాజమాన్యం సానుకూలంగా చర్చలకు ముందుకు రావాలని, కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని హెచ్చరించారు.“కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సీఐటీయూ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది” అని మాణిక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిస్లరీ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ సెక్రటరీ ఎన్.శేఖర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు శాంతకుమార్, రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# హాస్టల్ ఫుడ్‌పాయిజన్‌పై హ్యూమన్ రైట్స్ కమిషన్ సీరియస్

తొవ్వ ,జోగులాంబ గద్వాల్, నవంబర్ 1 బీబీ


జోగులాంబ గద్వాల్‌జిల్లాలోని ధర్మవరం బీసీ బాలుర హాస్టల్‌లో ఫుడ్‌పాయిజన్ ఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సీరియస్‌గా స్పందించింది. ఈ ఘటనను సుమోటో కేసుగా స్వీకరించిన కమిషన్, హాస్టల్‌లో 55 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఆహార భద్రత, పరిశుభ్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.ఈ నెల 24న ఉదయం 11 గంటలకు సమగ్ర నివేదికను సమర్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. హాస్టల్‌లో మొత్తం 125 మంది విద్యార్థులు ఉండగా, శుక్రవారం



రాత్రి భోజనం అనంతరం 9 గంటల తర్వాత 86 మంది విద్యార్థులు వాంతులు చేసుకున్నారని అధికారులు తెలిపారు. వీరిలో 55 మందికి అస్వస్థత ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రికి తరలించారు.విద్యార్థుల అస్వస్థతపై కలెక్టర్ బి.ఎం.సంతోష్ చర్యలు తీసుకున్నారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జయరాములును విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఘటనపై సమగ్ర విచారణ అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. సస్పెన్షన్ కాలంలో జయరాములు జోగులాంబ గద్వాల్‌లోనే ఉండాలని, ముందస్తు లిఖిత అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లకూడదని స్పష్టం చేశారు.ధర్మవరం ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహానికి ఆలంపూర్ ఆఫీసర్ డి.శేఖర్‌ను తాత్కాలిక ఇన్‌చార్జిగా నియమించినట్లు అధికారులు వెల్లడించారు

# కాబోయే భర్తతో కలిసి ప్రియుడ్ని హత్య

**తొవ్వ డెస్క్ న్యూఢిల్లీ, నవంబర్ 1:**




ప్రేమ త్రికోణం దారుణ హత్యకు దారితీసింది. కాబోయే భర్తతో కలిసి ప్రియుడ్ని హత్య చేసిన మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు.మిథాపూర్ ప్రాంతానికి చెందిన 29 ఏళ్ల లక్ష్మీ, ఈస్ట్ వినోద్ నగర్‌కు చెందిన ఇన్సూరెన్స్ ఏజెంట్ చందర్ (29)తో ఐదేళ్లుగా ప్రేమలో ఉంది. ఇదే సమయంలో 26 ఏళ్ల కేశవ్‌తో కూడా ప్రేమలో పడి, ఇటీవల నిశ్చితార్థం చేసుకుంది. ఇది తెలిసిన చందర్, పెళ్లి రద్దు చేయకపోతే జీవితాన్ని నాశనం చేస్తానని లక్ష్మీని బెదిరించాడు.దాంతో కోపం వచ్చిన లక్ష్మీ, కేశవ్‌తో కలిసి చందర్ హత్యకు కుట్ర పన్నింది. అక్టోబర్ 25న చందర్‌ను మిథాపూర్‌కు రప్పించి, ఫరీదాబాద్‌లోని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లారు. అక్కడ కేశవ్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి తాడుతో చందర్ గొంతు నొక్కి చంపి, తలపై కొట్టి మృతదేహాన్ని కాలువలో పడేశారు.దర్యాప్తులో సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా లక్ష్మీ, కేశవ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. మిగిలిన ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నారు.